## రిపోర్టర్లు కావలెను

కడప జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు..
నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్)
మైదుకూరు,రాజంపేట, రైల్వే కోడూరు, బద్వేలు, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి మరియు పులివెందులకు రిపోర్టర్లు కావలెను.

కడప జిల్లా బ్యూరో
9866445574



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



## రిపోర్టర్లు కావలెను

నెల్లూరు జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు
నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్)
కందుకూరు,ఉదయగిరి, కావలి, కొవ్వూరు, నెల్లూరు మరియు నెల్లూరు రూరల్ రిపోర్టర్లు కావలెను.

నెల్లూరు జిల్లా బ్యూరో : 9000847121
స్టాఫ్ రిపోర్టర్ : 77802 03352



సంపుటి 7 | సంచిక 248 | కర్నూలు | మంగళవారం, 23 జనవరి 2024 | పేజీలు 12 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# మన రాముడు వచ్చేశాడు..

- ఇక టెంట్లో ఉండాల్సిన పనిలేదు
- శతాబ్దాల నిరీక్షణకు తెర
- సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈ ఉజ్వల ఘట్టం
- ఎక్కడో లోపం వల్లే ఇన్నాళ్ల నిరీక్షణ
- అందుకు రాముడిని క్షమాపణలు కోరుకుంటున్నా
- మన ఆస్తి..అస్తిత్వం..సత్యం అంతా రాముడే
- కొత్త కాలచక్రం మొదలయ్యింది
- ఉద్వేగపూరతి ప్రసంగంలో ప్రధాని మోడీ



అయోధ్య,జనవరి22(శ్రీచక్ర) :
రాముడు వచ్చేశాడు..మన రాముడు వచ్చేశాడు..ఇక టెంటులో ఉండా÷-లసిన ఖర్మ రాముడికి లేదు... నభూతో నభవిష్యతి అనే రీతిలో అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ట అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. 'సియావర్ రామ్ చంద్ర కీ జై, హమారే రామ్ ఆ గయా హై' అంటూ అతిథులు, రామభక్తుల హర్షాతిరాకాలు మధ్య తన ప్రసంగాన్ని ప్రారంభించారు. వేలాది సంవత్సరాల తర్వాత కూడా రామప్రతిష్ఠ జరిగిన ఈరోజును ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. రాముని దివ్యాశీస్సులు ఈరోజు మనం అంతా చవిచూస్తున్నామని అన్నారు. శతాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ శ్రీరాముడు ఎట్టకేలకు మనముందుకు వచ్చారని అన్నారు. శతాబ్దాల సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈరోజు రాముడు తిరిగి వచ్చారని అన్నారు. దశాబ్దాల పాటు న్యాయపోరాటం జరిగిందని, న్యాయాన్ని గెలిపించిన భారతదేశ న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈరోజు రాముడికి క్షమాపణ చెప్పకుంటున్నానని, మన ప్రయత్నాలో, త్యాగాల్లో ఎక్కడో లోపం జరిగి శతాబ్దాలుగా ఈరోజు కోసం నిరీక్షించాల్సి వచ్చిందని మోదీ అన్నారు. ఈరోజు అందరి కల సంపూర్ణమైందని, శ్రీరామచంద్రుడు అందర్నీ తప్పనిసరిగా క్షమిస్తారని తాను నమ్ముతున్నానని చెప్పారు. జనవరి 22వ తేదీన సూర్యుడు అత్యద్భుతమైన మెరుపులతో కాంతులు వెదజల్లారని, 2024 జనవరి 22వ తేదీ కేవలం క్యాలెండర్ మీద రాసిన రాత కాదని, సరికొత్త కాలచక్రానికి కేంద్రస్థానమని అన్నారు. రామ్‌లల్లా ఇంకెంతమాత్రం టెంట్‌లో కాలం గడపాల్సిన అవసరం లేదని, ఆయన భవ్యమైన రామాలయంలోనే కొలువుతీరుతారని చెప్పారు. రామాలయం జాతీయ ప్రజ్ఞకు సంకేతమని, విశ్వాసాలకు ప్రతీక అని, రాముడు దేశానికి పునాది అనిది, భారతదేశ ఆలోచనా విధానానికి, న్యాయానికి రాముడు ప్రతీక అని కొనియాడారు. దేశ కీర్తిపతాకం శ్రీరాముడని, రాముడిని గౌరవించుకుంటే ఆ ప్రభావం శతాబ్దాలు, వేలాది సంవత్సరాల పాటు ప్రజలపై ఉంటుందని అన్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ పేరుపేరునా ప్రధాని అభినందనలు తెలిపారు. దీనికి ముందు, అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనతో యావద్దేశం పులకించింది. నభూతో నభవిష్యతి అనే రీతిలో నిర్వహించిన బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలతో ముగియడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఉపవాస దీక్షను విరమించారు. ప్రధాన అర్చకుల నుంచి పవిత్ర తీర్థాన్ని స్వీకరించి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయోధ్య రామాలయ జ్ఞాపికను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి బహూకరించారు. 'పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఈ రోజు రామ భక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారు. ఎన్నో బలిదానాలు, పోరాటాలు, త్యాగాల తర్వాత మన రాముడు మళ్లీ అయోధ్యకు వచ్చాడు. ఈ శుభ గడియల్లో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. ఈ కార్యం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నా. కొన్ని వందల ఏళ్ల తర్వాత కూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారు. స్వాతంత్య్రం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశాం. ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారమైంది. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ రోజు దేశమంతా దీపావళి జరుపు కుంటోంది. ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోదీ పిలుపునిచ్చారు. రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, కానీ, చివరకు న్యాయమే గెలిచించిందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 'ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించా. రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించా. ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోని రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నా. సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించా. ఈ క్షణం దేశ ప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనం. ఇది మన విజయానికే కాదు.. వినయానికి కూడా సూచిక. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థం చేసుకోలేకపోయారు. రామనామం ఈ దేశ ప్రజల కణకణంలో నిండి ఉంది. మన దేశ సంస్కృతి కట్టుబాట్లకు రాముడే మూలం. ఆయన ఆదర్శం, విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యం. ఇది విగ్రహ ప్రాణ ప్రతిష్ఠే కాదు.. మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ. రాముడు వివాదం కాదు సమాధానం. రాముడు అగ్ని కాదు.. వెలుగు. రాముడే భారత్ ఆధారం. ఆయనే భారత్ విధానం. రాముడే నిత్యం.. ఆయనే నిరంతరం. రాముడే విశ్వం.. ఆయనే విశ్వాత్మ' అని మోదీ కొనియాడారు. త్రేతా యుగంలో ప్రజలు రాముడు 14 ఏళ్ళు ఎదురు చూస్తే.. అయోధ్య వాసులు 500 ఏళ్ల నుంచి ఈ సమయం కోసం ఎదురు చూశారని అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం అయోధ్యలో జరిగిన సభలో మోదీ తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ఈ అద్భుత ఘట్టం సాకారమైంది. ఈ క్షణం కోసం దేశమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసింది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారింది. త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. అయోధ్య ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా వర్ధిల్లుతుంది. మోదీ దూరదృష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైంది. అయోధ్యకు పూర్వవైభవం తెచ్చేందుకు రూ. వందల కోట్లు కేటాయించారు. రాముడు మనకు ఓర్పు బోధించారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకను తిలకించిన ఈ తరం ఎంతో అదృష్టవంతులు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుంది. ఇందులో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు' అని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.



## కమనీయం శ్రీ అభయ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన

- మంత్రాలయంలో శ్రీ రాముని శోభ యాత్ర
- మూలరాములకు ప్రత్యేక పూజలు
- శ్రీ రాముని ఏకశిలా విగ్రహానికి పూజలు చేసిన పీఠాధిపతులు
- జై శ్రీ రామ్ నామస్మరణతో మార్మోగిన మంత్రాలయం
- శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి


2

## 500 సంవత్సరాల పోరాట ఫలితంగా తిరిగి పొందిన శ్రీరామ జన్మభూమి

- శ్రీ సద్గురు భానుమతమ్మ


2

## కఠిన దీక్షను విరమించిన మోడీ

- ప్రాణప్రతిష్ట ముగియడంతో చరణామృత్ సేవనం

అయోధ్య, జనవరి22(శ్రీచక్ర) :

అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి ఆయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోదీకి 'చరణామృత్' ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్ఠానం పాటించినందుకు ఆయన్ను అభినందించారు. తాను 11 రోజుల పాటు ప్రత్యేక అనుష్ఠానం పాటించనున్నట్లు ప్రధాని మోదీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. 'రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి.

## ఈ భూమ్మీద నా అంత అదృష్టవంతుడు లేడు

- **రామ్‌లల్లా విగ్రహ శిల్పి అరుణ్‌యోగిరాజ్**

**అయోధ్య, జనవరి22(శ్రీచక్ర) :**

ఈ భూమ్మీద తన కంటే అదృష్టవంతులు ఎవరూలేరని రామ్‌లల్లా విగ్రహ రూపకర్త అరుణ్ యోగిరాజ్ అమితానందం వ్యక్తం చేశారు. ఈ మైసూరు శిల్పి తయారుచేసిన విగ్రహాన్ని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఎంపిక చేయగా.. అది ఈ రోజు ఆలయంలో కొలువుతీరింది. 'ఈ క్షణం ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే అనే భావన కలుగుతోంది. నా పూర్వీకులు, కుటుంబ సభ్యులు, రామ్‌లల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉంటాయి. ఒక్కోసారి ఇదంతా కలలా అనిపిస్తుంది' అని మీడియా ఎదుట ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ముగ్గురు శిల్పులు వేర్వేరు శిలలతో రాముడి శిల్పాలను చెక్కగా అందులో ఒక్క విగ్రహాన్ని గర్భగుడికోసం ఎంపిక చేశారు. అది యోగిరాజ్ చెక్కినది. మిగిలినవాటిని కూడా ఆలయంలోనే ఇతర ప్రాంతాల్లో ఉంచుతారు. రామ్‌లల్లా అని భక్తులు పిలుచుకునే ఈ చిన్నారి రాముడి విగ్రహాన్ని 51 అంగుళాల ఎత్తుతో ఆకర్షణీయమైన కృష్ణశిలతో తీర్చిదిద్దారు. శ్రీరామనవమి రోజున సూర్యకిరణాలు రాముడిపై ప్రసరించే విధంగా ఈ విగ్రహం ఎత్తును నిర్ణయించారు. ఈ రోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తయింది.

## దేశచరిత్రలో సువర్ణాధ్యాయం

- **ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్**

**అయోధ్య, జనవరి22(శ్రీచక్ర) :**

చారిత్రక నగరం అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ఔన్నత్యాన్ని పునరుజ్జీవింపజేసే ఈ వేడుకకు సాక్ష్యంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం 'ఎక్స్'లో ఓ సందేశాన్ని పోస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్‌ఖడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన వేడుకకు మార్గనిర్దేశర చేసిన గురువులు, సాధువులు, మహనీయుల సమక్షంలో 11 రోజుల కఠిన అనుష్ఠానంతో ఆయన పవిత్రమైన ఆచారాలను పాటించారని గుర్తు చేశారు. జనవరి 22వ తేదీ మన నాగరికత పథంలో గొప్ప రోజుగా నిలిచి పోతుందన్నారు. ఈ సందర్భంగా జీవితంలోకి జ్ఞానోదయం, శాంతి, సామరస్యం, సదాచారాన్ని తీసుకురావడానికి శ్రీరాముడి క్షమాగుణం, శౌర్యం, చిత్తశుద్ధి, వినయం, శ్రద్ధ, కరుణ అనే విలువలను పెంపొందించుకునేందుకు సంకల్పిద్దామని పిలుపునిచ్చారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని నరేంద్ర మోదీ ఈరోజు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు ఏడు వేల మంది పాల్గొననున్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. బహుళ అంచెల భద్రత కోసం వేల మంది పోలీసులను మోహరించింది.

# కమనీయం శ్రీ అభయ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన





- **మంత్రాలయంలో శ్రీ రాముని శోభ యాత్ర**
- **మూలరాములకు ప్రత్యేక పూజలు**
- **శ్రీ రాముని ఏకశిలా విగ్రహానికి పూజలు చేసిన పీఠాధిపతులు**
- **జై శ్రీ రామ్ నామస్మరణతో మార్మోగిన మంత్రాలయం**
- **శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, జనవరి 22 (శ్రీచక్ర) :**

అయోధ్య క్షేత్రంలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ను పురస్కరించుకుని మంత్రాలయం లో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో, శ్రీ అభయ రామచంద్రున్ని శోభ యాత్ర సోమవారం ఘనంగా సాగింది. జై శ్రీరామ్ నామంతో మంత్రాలయం మార్మోగింది. ముందుగా పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థులు యోగీంద్ర కళా మండపంలో శ్రీ రాముడికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. . అనంతరం గ్రామస్థులు, భక్తుల మధ్య స్వామి వారి పల్లకి ని తుంగభద్ర నది తీరం, వెంకటేశ్వర స్వామి, రామలింగేశ్వర, ఆంజినేయ్య స్వామి, మారికాంబదేవి దేవాలయాల ముందు గా పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి ఎంటీఆర్ సర్కిల్, స్టేట్ బ్యాంక్ మీదుగా నాగలదిన్నె రహదారి గుండా రామచంద్ర నగర్ లో ప్రవేశించి వాల్మీకి విగ్రహం వద్ద నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు భాగం గుండా రాఘవేంద్రనగర్ లో ప్రవేశించి యల్లమ్మ గుడి మీదుగా వినాయక సర్కిల్ వద్ద ప్రధాన రహదారి గుండా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా తిరిగి శ్రీ మఠం వరకు ఉరేగింపు నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్ లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి స్వామి వారి కి పూలమాలలు వేసి నమస్కరించి పల్లకిని మోశారు. అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థులు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికి పూలమాల వేసి ఆశీర్వాదించారు. అలాగే శోభ యాత్ర లో టీడీపీ నాయకులు ఎన్ రాఘవేంద్రరెడ్డి రాముడి పల్లకి మోశారు. అనంతరం అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా బెంగళూరుకు చెందిన కృష్ణమూర్తి ,హరీష్ వారి బృందం ఏర్పాటు చేసిన 56అడుగుల శ్రీ రాముని ఏకశిలా విగ్రహానికి పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. వేడుక ప్రారంభం నుంచి చివరి వరకు కులమతాలకు అతీతంగా ముస్లిం లు యాత్ర లో పాల్గొన్ని జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటు శ్లోకాలు పలికారు. స్వామి వారి పల్లకోత్సవం ను పురస్కరించుకుని గ్రామంలోని పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా అల్పాహారం, నిమ్మకాయ రసం, వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. మరి కొంత మంది బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో జై శ్రీరామ్ జెండాలు, కండువా లు పంపిణీ చేశారు. శోభ యాత్ర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం, కోసిగి సీఐ లు ఏరిషావలి, ప్రసాద్ ఎస్ఐ లు వేణుగోపాల్ రాజు, కిరణ్, సతీష్, సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవశెట్టి , మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు , వెంకటేష్ జోషి , అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ స్వామి , వనిత క్లబ్ సభ్యులు, మండల నాయకులు పెట్రోలు బంక్ శీనన్న, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# బాలరాముడికి కలువలతో మోడీ పూజలు








- **ప్రత్యేకంగా తెప్పించి సమర్పణ**

**అయోధ్య, జనవరి22(శ్రీచక్ర) :**

దేశవ్యాప్తంగా రామనామం మార్మోగింది. అందరి చూపూ అయోధ్య వైపే. గర్భగుడిలో కొలువుతీరిన బాలరాముడిని చూసి భక్తులు పులకరించిపోయారు. 500 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడిందన్న ఉద్విగ్న క్షణాల మధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక వైభవంగా పూర్యింది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ముగిసింది. సరిగ్గా మధ్యాహ్నం కాలంలో ఈ క్రతువు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ ఘట్టం పూర్తైంది. ఆలయం వెలుపల ఏర్పాటు చేసిన స్క్రీన్స్‌లో ప్రాణ ప్రతిష్ఠ తంతుని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రధాని మోదీతో పాటు 14 జంటలు ఈ క్రతువులో పాల్గొన్నాయి. ఈ ముహూర్తాన ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిపోయింది. అయితే పూజ సమయంలో మోదీ...శ్రీరాముడికి కలువ పూలతో పూజ చేశారు. పూజకు ఎన్నో పూలు ఉపయోగిస్తాం..కానీ...కలువ పూలు మరింత ప్రత్యేకం హిందువులు కలువపూవును పరమ పవిత్రంగా భావిస్తారు. ఈ పువ్వు స్వచ్ఛత, జ్ఞానం, ఆధ్యాత్మిక వృద్ధిని సూచిస్తుంది. బురద నీటి నుండి ఉద్భవించే ఈ పూలు ఆధ్యాత్మిక జ్ఞానోదయం, అంతః సౌందర్యం అభివృద్ధి చెందడానికి సూచనగా భావిస్తారు. కలువ పూలతో పూజ చేస్తే కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని, చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయని చెబుతారు. హిందూధర్మంలో కలువ పువ్వుకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. ఇది వివిధ దేవతలతో సంబంధం కలిగి ఉంటుంది. సాధారణంగా మతపరమైన వేడుకలు, ప్రార్థనల సమయంలో భగవంతునికి ఈ పుష్పాన్ని సమర్పిస్తారు. హిందూ పురాణాలలో, సరస్వతీ దేవి, లక్ష్మీ దేవి కలువ పూలపై కూర్చుని ఉన్నట్టు చెబుతారు. కలువ పూలు ఆయా దేవతల ఉనికిని, ఆశీశ్సులను సూచిస్తుంది. మనిషిలో జ్ఞానం, కరుణ, ప్రేమ వికసించడాన్ని ప్రతిబింబిస్తుంది కమలం.

# 500 సంవత్సరాల పోరాట ఫలితంగా తిరిగి పొందిన శ్రీరామ జన్మభూమి





- శ్రీ సద్గురు భానుమతమ్మ

**కర్నూలు, జనవరి 22(శ్రీచక్ర) :**

500 ఏళ్ల పోరాట ఫలితంగా శ్రీ రామ జన్మామినీ తిరిగి పొందిన సందర్భంగా అయోధ్యలో జరిగిన బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ సద్గురు భానుమతమ్మ ఆశీస్సులతో సోమవారం నగరంలోనీ వెంకటరమణకాలనీ తన ఇంట్లో శ్రీ రామనాథ వేదాంత ప్రచారమండలి సంఘ సభ్యులు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమము ఘనంగా ,భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆ సందర్భంగా గురుదేవులు అనుగ్రహ భాషణం చేస్తూ రాముడంటే కేవలం విగ్రహం కాదని ,రామో విగ్రహవాన్ ధర్మః అంటూ ధర్మమే రాముడు రూపం ధరించింది అని తెలిపారు. ధర్మ మార్గంలో దేహ యాత్రను కొనసాగిస్తూ , ఆత్మా రాముడిగా మీలో ఉన్న రాముడిని (నేనును) తెలుసుకోమన్నారు. దేశాధినేతలు శ్రీ రామ చంద్రుడిని ఆదర్శంగా తీసుకొని పరిపాలిస్తే దేశం లో రామరాజ్యం నెలకొని శాంతి సౌభాగ్యాలతో సుభిక్షంగా ఉంటుందని హితవు పలికారు. సమస్త విశ్వానికి భారతదేశము గురు స్థానము వంటిదని, యావత్ ప్రపంచము ఆధ్యాత్మిక జ్ఞానం కొరకై మన దేశం వైపు చూస్తూ ఉన్నది అన్నారు.ఆత్మ (నేను) అని, దేహము (నాది) అని ,నేనును, నాదినీ వేరు చేసుకుని ఆత్మానాత్మ వివేకం కలిగి ఆత్మ జ్ఞానాన్ని పొంది మానవ జన్మ ను సార్థకం చేసుకోవాలని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు సంధ్యా రంగనాథ్.. మాధురి వెంకటేష్.. అనిత రాము.. ఇందు నరసింహ.. సుధ సురేంద్ర కర్నూలు శాఖ వేణు, శివ బెలుగుప్ప శాఖ.. కాత్యాయని కృష్ణమూర్తి.. మణి రాజశేఖర్ నంద్యాల శాఖ.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు జనవరి 22 (శ్రీచక్ర) :**

జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో స్పందన కార్యక్రమం లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖల పరిధిలో చేయాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను విధిగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. వేడుకలు నిర్వహించే మైదానాన్ని సిద్ధం చేయాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, ప్రోటోకాల్ బాధ్యతలు, సీటింగ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు గత ఏడాది మాదిరిగానే నిర్వహించాలని, ఈ ఏడాది మరిన్ని విభిన్నమైన తెలుగు పాటలను ఎంపిక చేయాలని నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాదిలో జిల్లా సాధించిన ప్రగతి విశేషాలను తెలియపరుస్తూ శకటాలను ప్రదర్శించాలని, అందరూ సమన్వయం వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మెరుగైన సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని అందుకుగాను ఆయా కార్యాలయాల హెచ్ఓడి లు ఎంపిక చేయబడిన వారి వివరాలను త్వరగా డిఆర్ఓ గారికి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య,డీఆర్వో కె. మధుసూదన్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల పూజ మహోత్సవం





**పెద్దకడబూరు,జనవరి 22 (శ్రీచక్ర) :**

రామ జన్మభూమి అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దకడబూరు గ్రామంలో శోభృత నామ సంవత్సరం ఉత్తరాయణం ద్వాదశి సోమవారం శ్రీ సీతారాముల దేవాలయంలో ఆలయ ధర్మకర్త రామలింగారెడ్డి దంపతులు, కరణం కృష్ణమూర్తిస్వామి దంపతులు, నరవ రమాకాంతరెడ్డి దంపతులు, విజేయేంద్రరెడ్డి దంపతులు, శివరామిరెడ్డి దంపతులు సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు శేషగిరి జోషి స్వాముల వారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మండపం నందు అయోధ్యలో జరిగే శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను లైవ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు స్వాముల వారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి సీతారామస్వామి దేవాలయము నుండి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వరకు గ్రామ పురవీధుల గుండా జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పెద్దలు భక్తాదుల ఆధ్వర్యంలో శ్రీరాముల వారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు నరసింహాచారి, రామ భక్తులు పాల్గొన్నారు.





## ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన



**పెద్దకడబూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

రాబోయే ఎన్నికల్లో ఉపయోగించే ఈవీఎంలపై పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోన, ముచ్చిగిరి గ్రామాల్లో సోమవారం ఈవీఎంలపై ఓటర్లకు వీఆర్ఏలు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రధాన కూడలిలో ఓటర్లను పిలిచి ఈవీఎం నమూనాను చూపిస్తూ ఓటు ఎలా వేయాలి, ఓటు వేసిన తర్వాత పూర్తయినట్లు సంకేతం ఏమిటి అనే విషయాలపై వీఆర్ఏలు అవగాహన కల్పించారు. ఈవీఎంల అవగాహనకు ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది.

## అయోధ్య శ్రీ రాముని ప్రారంభోత్సవం సందర్భంగా దీపోత్సవం



**మంత్రాలయం, జనవరి 22 (శ్రీచక్ర) :**

అయోధ్య శ్రీ బాల రాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా, సోమవారం సాయంత్రం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర వైభవంగా దీపోత్సవం వేడుకలు నిర్వహించారు. అంతకు ముందు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు దీపోత్సవంలో భాగంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు, గ్రామ మహిళలు శ్రీ మఠం కారిడార్ ప్రాంగణంలో దీపాలను వెలిగించి సంభరాలు జరుపుకున్నారు. పీఠాధిపతతలు మఠం ప్రాంగణంలో పర్యటించి దీపోత్సవాలను తిలకించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ తదితర మఠం పండితులు అధికారులు పాల్గొన్నారు.



## నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ

- అదే ప్రాతంలోనే వైఎస్సార్ విగ్రహం ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, జనవరి 22(శ్రీచక్ర):**

నవరత్నాలు – పేదలందరికి ఇల్లు పథకంలో భాగంగా సోమవారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామంలో అర్హులైన పేదలందరికి ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అందజేశారు. పట్టాల పంపిణీకి ముందు జగనన్న కాలనీ ప్రాంతంలో నన్నూరు మాజీ సర్పంచ్ విగ్రహదాత ఏర్పాటు



చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల ఎంపీపీ తిప్పన్న, నన్నూరు సర్పంచ్ బ్రహ్మయ్య, నన్నూరు మాజీ సర్పంచ్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓర్వకల్ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, ఓర్వకల్ మండల జేసిఎస్ కన్వీనర్ లోటర్ భాష, ఎంపీడీఓ, ఎమ్మార్వో, తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట పనులకు పీఠాధిపతి భూమిపూజ

**పెద్దకడబూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారులో ఉన్న రాయల చెరువు కడగమ్ము వద్ద కరకట్ట పనులకు బాపురం క్షేత్ర పీఠాదిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ సోమవారం భూమిపూజ నిర్వహించారు. మాధవరం రహదారిలో చిన్నతుంబలం ముఖద్వారం వద్దకు చెరువు నీళ్లు వెళ్లకుండా ఉండేందుకు మత్స్యశాఖ సహకార సంఘం జిల్లా వైస్ చైర్మన్ పెద్ద వీరేష్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లింగన్న గౌడ్, మహాదేవ గౌడ్, కడబూరి, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.



# మేము కేసులు పెట్టిన నిందితులను అరెస్టు చేయరా

- టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

మేము కేసు పెట్టిన నిందితులను అరెస్టు చేయరా అంటూ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. సోమవారం ఆయన స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్ఈబీ స్టేషన్‌లో ఎస్పీని దూషించిన వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై సుమోటో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాకీ డబ్బులు అడిగినందుకు తెదేపా నాయకుడు దస్తగిరి ఆయన కుమారుడి పై హత్యాయత్నం, కిడ్నాప్ కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. 2022లో నమోదైన హత్యాయత్నం కేసులో వైపాపా నాయకులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. మహిళా ఎస్సై పై ఇసుకాసురులు దాడి చేస్తే నిందితునులను ఇప్పటికీ పట్టుకోలేదన్నారు. ఈ సంఘటనల విషయంలో పోలీసులు సంఘాలు ఎందుకు స్పందించలేదో తెలిపాలన్నారు. ఇప్పటికైనా పోలీసులు ఏకపక్ష ధోరణి వీడాలని కోరారు. రానున్న టిడిపి ప్రభుత్వంలో నిజానిజాలు నిర్ధారణ చేయించి తీరతామన్నారు. త్వరలోనే అన్ని ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు జబీవుల్లా, మాజీ పట్టణాధ్యక్షులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, నాయకులు కోట శ్రీదేవి, సుంకర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల వర్కర్ల అరెస్టు దుర్మార్గం

- చెప్పలి పుల్లయ్య కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు




**కడప సిటీ, జనవరి 22 (శ్రీచక్ర) :**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి వర్కర్లను అర్ధరాత్రి అరెస్టు చేయడాని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానిక కడప జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అంగన్వాడి వర్కర్లపై వైసీపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా దుయ్యపట్టారు. సమాన పనికి సమాన వేతనం అంగన్వాడీ వర్కర్లు అడిగింది న్యాయమైన కోరికని ఆయన తెలియజేశారు. పెరిగిన నిత్యవసరాలు అనుగుణంగా వారికి జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గవర్నమెంట్ కు పనికి రానటువంటి, వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే పనికి వచ్చే విధంగా చెత్త,చెత్త యాప్‌లు తీసుకొని వచ్చి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అటువంటి యాప్ లను తొలగించాలని ఆయన ద్వజమెత్తారు. వారి హక్కుల కోసం న్యాయమైన కోరికల కోసం పోరాడుతుంటే, విదుల నుంచి తొలగించమని అల్టిమేటం జారీ చెయ్యటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి చేసిన తప్పు తెలుసుకుని అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విలేఖరుల సమావేశంలో టాక్సీ యూనియన్ స్టేట్ కోఆర్డినేటర్ హబీబుల్ల, కమలాపురం అసెంబ్లీ అధ్యక్షుడు అశోక్ రావు, షేక్ ఇమ్రాన్, రాజేష్, అనిల్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కరువైన లేడీ కానిస్టేబుల్స్

- ఆడవారని చూడకుండా వ్యవహరించిన మగ ఖాకీలు




**కడప సిటీ, జనవరి 22 (శ్రీచక్ర) :**

కడప నగరంలోని అంగన్వాడీ కార్యకర్తలు చేయుచున్నటువంటి, నిరాహార దీక్షలను భగ్నం చేసే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై యూనియన్ నాయకుడు ఓబులేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం లేడీస్ ని ఎవరు హ్యాండిలింగ్ చెయ్యాలి అనేటటువంటి జ్ఞానము లేనటువంటి ఎస్సైలు, కానిస్టేబుల్స్ ఈ ప్రభుత్వంలో ఉన్నందుకు రాష్ట్రంలో బతికేటటువంటి వ్యక్తులు సిగ్గుపడుతున్నారు. ఇంత నిరంకుశ పాలన పాలిస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు వీరిని నమ్మేటటువంటి అవకాశాన్ని కోల్పోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు స్ట్రైక్ చేస్తున్నటువంటి అంగన్వాడీల యొక్క న్యాయమైన కోరికలను యూనియన్ నాయకులు కోరారు.

# అర్జీలపై వెంటనే స్పందించాలి

- జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు



**కడప, జనవరి 22 (శ్రీచక్ర) :**

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలకు వెంటనే స్పందించి అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు తోపాటు..జేసీ గణేష్ కుమార్ గణేష్ కుమార్ డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, డిఆర్ డీఏపిడి, ఆనంద్ నాయక్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యుష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలలో చక్రయపేట మండలం, మారేళ్ళమడక గ్రామాయనికి చెందిన బొజ్జ శ్రీదేవి మారేళ్ళమడక గ్రామ పొలంలో రోడ్డు విస్తరణకు భూమిని తీసుకున్నారని నష్టపరిహారం చెల్లించాలని అభ్యర్తించారు. కడప సాయిపేట కు చెందిన సి. తులసమ్మ ఇంటి స్థలం మంజూరు చేయాలని, జమ్మలమడుగు మండల కేంద్రానికి చెందిన ఏస్. చలమయ్య తన అన్న తనకు తీయకుండా భూమిని తన పేరుపై ఆన్లైన్ చేసుకున్నారని అన్నదమ్ముల భాగములు పంచాలని, మైదుకూరు వినాయకనగర్ కు చెందిన ఎస్. లక్ష్మీ దేవి పొదుపు సంఘం లో 2021 వరకు డబ్బులు కట్టనని తిరిగి తనకు ఇవ్వాలని, అలాగే పింఛన్ కూడా ఇప్పించాలని స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడాలి

- కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి



**కడప అర్బన్, జనవరి 22 (శ్రీచక్ర) :**

అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడాలని కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు పెంచమని సమ్మె చేస్తే, మహిళలు అని చూడకుండా అక్రమ అరెస్టులు చేసి, అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లో నిర్బంధిస్తారా అని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించకపోగా, మరింత జటిలం చేసేలా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉందని, అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఆమె తప్పు పట్టారు. 40 ఒక్క రోజు సమ్మెతో రోడ్లు ఎక్కిన, ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి, దుర్మార్గపు చర్యలకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామాలలో తల్లి, బిడ్డల ఆరోగ్యం కోసం ఎంతో కష్టపడి సేవలు అందిస్తున్న, అంగన్వాడీల ను జగన్ రోడ్లపైకి నెట్టడం సరికాదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అంగన్వాడి, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# టీడీపీ నాయకులు టిక్కెట్ కోసమే దుష్ప్రచారం చేస్తున్నారు

- వైసీపీ కౌన్సిలర్ వరికుటి ఓబులరెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**



టిడిపి నాయకులు టికెట్ కోసమే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేకే ఆయనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వైసిపి 4 వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎంఆర్ కాలనీలోని అమృత్ పథకం కోసం పైపుల ఏర్పాటు సమయంలో పాడైన రోడ్డు పున:నిర్మాణానికి 7.50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని, 3,4 రోజుల్లో పూర్తవుతాయని వివరించారు. టిడిపి నాయకులు కేవలం వారి ఎమ్మెల్యే టికెట్ కోసం ఎమ్మెల్యే ను నిందించడం సరి కాదన్నారు. ప్రజలకు నిజానిజాలు తెలుసని, వారు సరైన అభ్యర్థికే ఓటేస్తారని తెలిపారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠా నేపథ్యంలో వైఎంఆర్ కాలనీలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద వితరణ చేశామన్నారు.

# 34వ అల్ ఇండియా కేడీ సింగ్ బాబు

- సబ్ జూనియర్ అండర్ 14 ఇయర్స్ బాయ్స్ హాకీ టోర్నమెంట్



**కడప సిటీ, జనవరి 22 (శ్రీచక్ర) :**

కడప ధ్యానచంద్ అకాడమీ డైరెక్టర్ కం సెక్రెటరీ సుభాన్ భాష మాట్లాడుతూ.. 34వ ఆల్ ఇండియా సబ్ జూనియర్ అండర్ 14 బాయ్స్ హాకీ టోర్నమెంట్ హెల్డ్ ఇన్ ధ్యాన్ చంద్ ఆస్ట్రో స్టేడియం,జి.జి. ఎస్ స్పోర్ట్స్ కాలేజీ,కృషి రోడ్ లక్నోలో జనవరి 26. 20 24 నుండి ఫిబ్రవరి 2. 20 24 వరకు నిర్వహించబడునుఅన్నారు, ఈ టోర్నమెంట్ ఆడుటకు కడప ధ్యాన్ చంద్ హాకీ అకాడమీ నుంచి వెళ్లడం జరగనుంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన 16 మంది క్రీడాకారులను సెలెక్ట్ చేయబడినది అన్నారు. సెలెక్ట్ అయినా క్రీడాకారులు, 1. సాయి మోహన్ 2. కే మస్తాన్ భాష 3. టి సురేష్.4 ఏ మహిధర్.5. వి హర్షవర్ధన్ రెడ్డి 6. వి జగన్మోహన్ రెడ్డి 7. సి పార్థి వర్మ 8. ఎస్ అజయ్ కుమార్ రెడ్డి9. ఎస్ అబూబకర్ సిద్దిక్ 10. పి వెంకట సందీప్ రెడ్డి 11. కే జస్వంత్ 12. కే కిషోర్ 13. కే నాగ తరుణ్ 14. కే సాయి చరణ్ 15. ఎస్ అలీ మురాద్ భాష 16. కే కీర్తన్ కాంత్ రెడ్డి కోచ్ నారాయణ మేనేజర్ ప్రదీప్ ఈ కార్యక్రమంలో ధ్యాన్ చంద్ హాకీ అకాడమీ డైరెక్టర్ కమ్ సెక్రటరీ సుభాన్ భాష గారు పిల్లలకు టీ షర్ట్స్ ఇవ్వడం జరిగినది ఇందులో. సీనియర్ క్రీడాకారులు కీర్తి. కమలాకర్ డి ఎస్ ఏ హాకీ కోచ్ కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్ట నేపథ్యంలో ప్రొద్దుటూరులో ప్రత్యేక పూజలు



**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్ట సందర్భంగా ప్రొద్దుటూరులో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఒంటెరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. స్థానిక వెంకటేశ్వర్ల పేట లోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం నందు సోమవారం అయోధ్య రామ మందిరములో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా డాక్టర్ వరుణ్ కుమార్, ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ కేశవ రెడ్డి పాల్గొని శ్రీరామ పట్టాభిషేకం చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ వరుణ్ కుమార్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరంలో మన జీవిత కాలంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టించడం మన పూర్వ జన్మ సుకృతం అని తతెలియచేశారు. ఇది అందరూ ఆనందించ దగిన విషయం అని తెలియచేశారు. అనంతరం ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామమందిర ప్రారంభం హిందు మతానికి సంబంధించిన విషయం కాదని, అంతరించి పోతున్న భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు పునరుజ్జీవనం కాగలదని తెలిపారు. రిటైర్డ్ ఎంఈఓ కేశవ రెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మొగలుల కాలం లో బాబర్ అనే వ్యక్తి పరిపాలన కొనసాగింది, మన హిందువుల ఐక్యతతో మన హిందువులందరూ పోరాడి ధర్మబద్ధంగా, న్యాయ బద్ధంగా అయోధ్యలో రాముడి జన్మ జరగడం, జీవన విధానం కొనసాగడం, వివాహం జరగడం వంటి అనేక సాక్షాల ఆధారంగా నిరూపించడం జరిగిందని వివరించారు. దీని కారణంగా మనం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరగడం ఎంతో ఆనందకరమన్నారు. రాముడిని ఆదర్శంగా తీసుకొని జీవించాలని సూచించారు.

# నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

- ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా.ప్రమోద



**కడప అర్బన్, జనవరి 22 (శ్రీచక్ర) :**

నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్‌లో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ వై. ప్రమోద తెలిపారు. సోమవారం నగరంలోని సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్‌లో ప్రతి మంగళవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమ జిల్లాలకు చెందిన ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అనతి కాలంలోనే ఎందరికో సంతానం ప్రాప్తిని కల్పించామని తెలిపారు. ప్రతి మంగళవారం కార్పొరేట్ వైద్యాన్ని సామాన్యులకు సైతం చేరువ చేసేందుకు వీలుగా సామాజిక సేవా దృక్పథంతో శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డాక్టర్ కన్సల్టేషన్ పూర్తిగా ఉచితమని, దంపతులకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. అలాగే మహిళలకు బేస్ లైన్ స్కానింగ్, పురుషులకు సెమెన్ అనాలసిస్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తామన్నారు. శిబిరానికి రాదలచినవారు సెల్ 7995629110 ను సంప్రదించాలని ఆమె కోరారు

# రామలింగేశ్వర స్వామి వారి శోభాయాత్ర

**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుల వారి స్వహస్తములతో ప్రతిష్టించబడిన సైకత శివలింగము కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రము అయినటువంటి శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరంలో సోమవారం అయోధ్య రామ మందిరం విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 8 గంటలకు గోమాత పూజతో మొదలుకొని, శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ దేవతా మూర్తులకు అభిషేకము ఉత్సవ విగ్రహ దేవతామూర్తులకు పంచామృతాభిషేకం తదుపరి సామూహికంగా హనుమాన్ చాలీసా మరియు శ్రీమద్ భగవద్గీత పారాయణము నిర్వహించబడినది. అయోధ్యలో విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగే కార్యక్రమం అంతయు దేవస్థానం నందు ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్ నందు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు దాదాపు 800 మంది భక్తాదులందరికి అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 4 గంటల నుండి శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ ఉత్సవ మూర్తుల శోభాయాత్ర 108 మంది మహిళలచే 108 కళశములతో స్వాగతం పలుకుతూ స్థానిక మహిళలచే కోలాట నృత్యము, తాళాల భజనలతో, మేళ తాళాల నడుమ రామేశ్వరం పురవీధుల నడుమ అంగరంగ వైభవంగా జై శ్రీరామ్ నినాదములతో శోభా యాత్ర నిర్వహించారు. శోభా యాత్ర అనంతరం 108 కలశములలోని పవిత్ర జలములతో శ్రీ కాశీ హనుమత్ లింగేశ్వర స్వామి మరియు శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి వార్లకు అభిషేకము నిర్వహించారు.



## గండి దేవస్థానం చైర్మన్‌కు అభినందనల వెల్లువ



**కడపసిటీ, జనవరి 22 (శ్రీచక్ర) :**

శ్రీ గండి వీరాంజనేయ దేవస్థానం చైర్మన్‌గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన కావలి క్రిష్ణ తేజకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. కడప నగరానికి చెందిన సద్గురు రామానంద స్వామి డయాగ్నోస్టిక్స్ చైర్మన్ డాక్టర్ పి.వంశీ క్రిష్ణ, మృదుల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ లు సన్మాన పత్రం అందజేసి, శాలువాతో సత్కరించి,పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్రిష్ణ తేజ కు పిన్న వయసులోనే గండి దేవస్థానం చైర్మన్గా అవకాశం రావడం అదృష్టం అన్నారు. గండి వీరాంజనేయ స్వామి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. వేంపల్లి మండలంలో ప్రజలతో నిత్యం మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కావలి కుటుంబం ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. క్రిష్ణ తేజ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ నేత్రాలయ డైరెక్టర్ డాక్టర్ టి.శశి బిందు, ప్రముఖులు హరినాథ్,శ్రవణ్, ప్రేమ్ కుమార్,సురేంద్ర,మీనా తదితరులు పాల్గొన్నారు.

## అస్సాంలో రాహుల్ గాంధీని దేవాలయంలోకి రానివ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధం



**కడప సిటీ, జనవరి 22 (శ్రీచక్ర) :**

అస్సాంలోని హైబోరాగావ్లోని శ్రీ శ్రీ శంకర్ దేవ్ సత్ర ఆలయాన్ని సందర్శించడానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడాన్ని గుడ్లకుంట శ్రీరాములు తప్పు పట్టారు. ఇది ఆరాధన స్వేచ్ఛ మరియు మతపరమైన ఆచారాలలో ప్రభుత్వ జోక్యంపై తప్పు పట్టారు. దీనికి వ్యతిరేకంగా కడప పట్టణంలోని ఐటిఐ సర్కిల్‌లో గల గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. "ఆలయాన్ని ఎవరు ఎప్పుడు సందర్శించాలో ప్రధాని మోడీ నిర్ణయిస్తారా? అని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి ప్రశ్నించారు. "మనము ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నాము, కానీ అస్సాంలో స్థానిక ఎంపీ గౌరవ్ గొగోయ్ను కూడా ఆపుతున్నారు, ఇది అన్యాయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, మధు రెడ్డి, మహమ్మద్ అలీ ఖాన్, కోటపాటి లక్ష్మయ్య,శామలమ్మ, చెప్పలి పుల్లయ్య, లావణ్య, సుబ్బారెడ్డి హబీబుల్లా, అరుణ్ కుమార్,యశ్వంత్ రహంతుల్లా ఫరీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరంలోని రామ దేవాలయాలు కళకళ



**కడప సిటీ, జనవరి 22 (శ్రీచక్ర) :**

కడప పట్టణ ములో బుడ్డాయిపల్లి గ్రామంలో గల రామ దేవాలయం నందు భక్తులు పరవశించే మాదిరిగా పూజా కార్యక్రమాలు జరిగాయని గుడి యొక్క ప్రధాన అర్చకులు జోగినేని వెంకట హేమంత్ అన్నారు. ఆయన మంత్ర వచరణతో పూజా కార్యక్రములో పాల్గొన్న వేలాదిమంది భక్తులను వారి వారి గోత్రనామాలను బట్టి ఆశీర్వ వచనాలు పలికినారు. ఈ సందర్భంగా రామ దేవాలయం గుడి కమిటీ సభ్యులు, పెద్దలు, చిన్నలు భగవంతుని దర్శనం చేసుకుని త రించిపోయినారు. పూజా కార్యక్రమం అయిన పి మట గ్రామస్తుల సహకారంతోటి కమిటీ సభ్యులు, సాయి రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రామకృష్ణ, శేషు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

- కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్



**కడప, జనవరి 22 (శ్రీచక్ర) :**

నగరపాలక పరిధిలోని అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ సాయి ప్రవీణ్ చంద్ అధికారులు ఆదేశించారు. ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించు జగనన్నకు చెబుదాము కార్యక్రమము సోమవారము నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత శాఖ అధికారులు మరియు నగరపాలక సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చినటువంటి అర్జీలను కూడా శాఖాధిపతులు వాటి కేటాయించిన సమయానికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పరిష్కరణ నందు న్యాయ పద్ధతిలో పరిష్కార జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సానిటేషన్ విభాగ అధికారులతో మాట్లాడుతూ కడప నగరం నందు 100% ఇంటింటి చెత్త సేకరణ జరగల చర్యలు తీసుకోవాలని ఎక్కడ కూడా చెత్త పాయింట్లు నందు చెత్త నిలువ ఉండకుండా శుభ్రం చేసే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. నగరం నందు జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులలో భాగంగా నాణ్యత లోపాలు లేకుండా పనులను వాటి కేటాయించిన సమయానికి పూర్తి జరిగేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా అనాథ నిర్మాణాలు లేకుండా తరిగిన చర్యలు తీసుకుంటూ అనుమతి లేని ఫ్లెక్సీలను ఎప్పటికప్పుడు తీసివేసేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టౌన్ ప్లాన్ విభాగా అధికారులకు ఆదేశించారు.

## శ్రీరామ ప్రతిష్ట సందర్భంగా కృష్ణాలయంలో అన్నదానం

- చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

హిందూ కాలమానిని (క్యాలెండర్) ప్రకారం శ్రీ మహావిష్ణువు దశావతారాల్లోని కూర్మావతారాన్ని ధరించిన రోజు, కూర్మ ద్వాదశిగా పిలువబడే పుష్యమాసం, శుక్లపక్ష ద్వాదశి రోజైన సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శ్రీరామ జన్మభూమి క్షేత్రతీర్థ, అయోధ్య లోని నవనిర్మితమైన రామమందిరంలో దేశానికే గర్వకారణంగా కనీవినీ ఎరుగని రీతిలో నీలమేఘశ్యాముడు, బాలరాముడు(రామ్ లల్లా) యొక్క ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని దేశమంతటా వాడవాడలా రామ నామస్మరణ మారుమ్రోగుతూ సంబరాలు జరుగుతున్న శుభవేళ ప్రొద్దుటూరు శ్రీకృష్ణలయంలో ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాలయంలో పూజా కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి గండి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, ట్రెజరర్ నాగ మునయ్య, వేల్పుల బాల పుల్లయ్య, కమిటీ సభ్యులు మాచినేని బాబు, వెంకటసుబ్బయ్య మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, జయచంద్ర యాదవ్, సంజీవ రాయుడు యాదవ్, సోమరావుపల్లి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు

## ప్రొద్దుటూరులోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

హిందూ కాలమానిని ప్రకారం శ్రీ మహావిష్ణువు దశావతారాల్లోని కూర్మావతారాన్ని ధరించిన రోజు, కూర్మ ద్వాదశిగా పిలువబడే పుష్యమాసం, శుక్లపక్ష ద్వాదశి రోజైన సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు శ్రీరామ జన్మభూమి క్షేత్రతీర్థ, అయోధ్య లోని నవనిర్మితమైన రామమందిరంలో దేశానికే గర్వకారణంగా కనీవినీ ఎరుగని రీతిలో బాలరాముడు(రామ్ లల్లా) ప్రాణప్రతిష్టను పురస్కరించుకుని ప్రొద్దుటూరు పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసం అసత్యాలు మాట్లాడటం తగదు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుత ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల వైసీపీ పనితీరు, ముఖ్యమంత్రి గురించి మాట్లాడిన మాటలు కేవలం రాజకీయ స్వార్థం కోసం చేసిన వ్యాఖ్యలే అని వివరించారు. విద్యా, అభివృద్ధి జరగలేదు అన్న షర్మిలకు అభివృద్ధి కనిపించలేదా రాజకీయ వివక్ష లేకుండా లబ్ధిదారులకు డబ్బులు జమ చేసింది తెలియలేదా, నాడు నేడు మన బడి క్రింద సమూలమైన మార్పులు, 24 వేల కోట్ల రూపాయల డ్వాక్రా రుణాల వడ్డీ రుణాలు మాఫీ, వ్యవసాయం కోసం ఇంటిగ్రేటెడ్ లాబ్ ల ఏర్పాటు కనిపీయలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధితో పాటు ప్రాంతీయ పార్టీలకు అహంకార వస్తుంది అని షర్మిల అన్నారని, రాష్ట్ర ప్రయోజనాలు ప్రాంతీయ పార్టీలతో నే సాధ్యమని స్పష్టం చేశారు. కాను ఎవరో వదిలిన బాణాన్ని కాదు అని షర్మిల అన్నారని, నాడు తాను జగన్ సంధించిన బాణాన్ని అని అన్న నీవు జగన్ అన్న దగ్గర ఉన్నంతవరకు బానానివి, ఇప్పుడు రాహుల్ గాంధీ, సోనియా ఆడిన రాజకీయ ఆటలో పావుగా మారవని విమర్శించారు. రాష్ట్రంలో ఏ మాత్రం లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాజకీయ పార్టీ గా తెలంగాణాలో ఉనికి కోల్పోయిన షర్మిల తాను జగన్ ను గద్దె దించటం అనటం హాస్యాస్పదంగా వుందన్నారు. వైసీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రానుందని, వైసీపీని గద్దె దించే శక్తి షర్మిలకు ఎంతమాత్రం లేదన్నారు. ఇప్పటి నుండి షర్మిలను రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా తాము చూడటం లేదని, సోనియా పెంపుడు కూతురు షర్మిల అన్నారు. తమ నుండి ఎ సమాధానం అయినా మర్యాదపూర్వకంగానే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

మున్సిపల్ పరిధిలోని వైఎంఆర్ కాలనీలోని నాలుగో వార్డ్‌లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కోసం పైపుల ఏర్పాటు సమయంలో పాడైన రోడ్డు పున:నిర్మాణానికి 7.50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించామని తెలిపారు. పట్టణంలో అన్ని వీధులలో రోడ్డు, సిసి రోడ్డు, మౌలిక సదుపాయాలు కల్పించి, అభివృద్ధి చేయడమే వైసీపీ అజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.



## తాను అధికార పార్టీ నాయకున్ని కాదు అధికారులు నా మాట వినడానికి

- టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు



**ప్రొద్దుటూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

తాను అధికార పార్టీ నాయకుడిని కాదని అధికార పార్టీ నాయకుడు మాటలు మాత్రమే అధికారులు వింటారని అది వైసిపి నాయకులు గమనించాలని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం స్థానిక పిఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో సగర సంక్షేమ సంఘం వారి కళ్యాణ మండప నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సొంత నిధులతో ఏటి పోరంబోకు స్థలాన్ని విక్రయించే ప్రయత్నంలో అధికారులు అడ్డుకుంటే, ఆ అధికారులను తాను పంపించానని ఎమ్మెల్యే రాచమల్లు తనపై అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. ఏటి పురంబోకు స్థలంపై ఎవరికి హక్కు లేదన్నారు. అలాంటి స్థలానికి కళ్యాణ మండపం భూమి పూజ చేసేందుకు వెళ్లిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అధికారులు అడ్డుకున్నారన్నారు. ఆ విషయంలో తానే అధికారులను పంపించానని ఏ గుడిలో ప్రమాణం చేసిన తనకు సంబంధం లేదని ఏ గుడికి అయినా వచ్చి ప్రమాణం చేస్తానని తెలిపారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లుకు సూచించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దోచుకోవడానికి అలవాటు పడిన ఎమ్మెల్యే రాచమల్లు తెలుగు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నాడని తెలిపారు రాబోయే ఎన్నికలలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఎమ్మెల్యే రాచమల్లు చేసిన అవినీతిని అంతా బయటకు తీస్తామని వివరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఇవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చే శ్రీరామ నామ సంకీర్తనలు

**కలసపాడు, జనవరి 22 (శ్రీచక్ర) :**



కడప జిల్లా కలసపాడు పట్టణంలో 300 మంది విద్యార్థులు చే కలసపాడు గ్రామ పురవీధుల గుండా రామనామ సంకీర్తనలు చేశారు. కుల మతాలకు ఆ తీతంగా భారతీయ సాంప్రదాయ పద్ధతిలో రామ నామ స్మరణ చేసుకొంటూ కోలాట భజన లతో ప్రజలను ఆకర్శించే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. మొదట గా సేయింట్ ఆంటోనీస్ పాఠశాల నుంచి వై యస్ ఆర్ సర్కిల్ మీదుగా రామమందిరం ను దర్శిస్తూ రామ నామ స్మరణ లతో పెద్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలి

**కడప, జనవరి 22 (శ్రీచక్ర) :**




రానున్న ఎన్నికలకు ముందస్తుగానే సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవనం నందు ఎన్నికలు, ఆడుదాం ఆంధ్ర, కుల గణన, గడపగడపకు మన ప్రభుత్వం పనులు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు పంపిణీ తదితర అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు సంబంధించి ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు ఎన్నికల పోలింగ్ సిబ్బందికి సంబంధించి వివరాల సేకరణ గతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ పనులను అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. కుల గణన 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను నా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజుతోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, ప్ అసిస్టెంట్ కలెక్టర్లు భరద్వాజ, ప్రత్యూష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల వల్ల అధికారులు బలవుతున్నారు

**కడప, జనవరి 22 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ వైసీపీ అధికారంలోకి రావాలని ఇష్టానుసారంగా దొంగ ఓట్లు ఎక్కిస్తున్నారని ఇందులో అధికారులు బలవుతున్నారని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి. ఎస్ .అమీర్ బాబు ,సీనియర్ నాయకులు అల్లం ఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి ఆమూరి బాల దాసు, లు అన్నారు .సోమవారం కడప నగరంలోని రెండవ గాంధీ బొమ్మ దగ్గర నుండి ఏడు రోడ్ల సర్కిల్ వరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ .జగన్మోహన్ రెడ్డి దొడ్డిదారిన అక్రమ ఓట్లు ఎక్కించి గెలవాలని చూస్తున్నారని అన్నారు .అక్రమ ఓట్లు ఎక్కించడంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి అధికారులను బలి చేస్తున్నారన్నారు. తిరుపతిలో జరిగిన అక్రమాలపై మా నాయకులు చంద్రబాబు, నాయుడు పవన్ కళ్యాణ్, లు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయగా ఐఏఎస్ అధికారి, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు ,కంప్యూటర్ సిబ్బంది ,బలయ్యారు అన్నారు. జగన్ ఎన్ని కుట్రలు పండిన వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గెలవడం ఖాయం అన్నారు .రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరగాలంటే చంద్రబాబు పాలన అవసరమన్నారు ప్రతి ఒక్కరికి ఇల్లు అనే పేరుతో నగరానికి దూరంగా ఇండ్లు ఇస్తూ చెరువు కుంటలలో నిర్మిస్తే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు .ప్రజలపై అనేక పన్నులు వేసి చివరకు చెత్త మీద కూడా పన్నువేసి చెత్త ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తానే మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుంటానని చెప్పి 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పి గెలిచిన తర్వాత ప్రజలపై పన్నుల భారంతో ప్రజలు విసుకు చెంది ప్రజలు ఎప్పుడు ఇంటికి పంపాలా అనే విధంగా ఉన్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా జగన్మోహన్ రెడ్డి చేశారన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వచ్చినప్పటికీ జగన్ అధికారంలోకి వస్తానే వారి అరాచకానికి తట్టుకోలేక కొన్ని పరిశ్రమలు వెనుతిరిగాయని తెలిపారు .యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకునే అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు .మినీ మేనిఫెస్టోలో ఇచ్చిన 6 హామీలను ప్రజలకు తెలుపుతూ చంద్రబాబు రాష్ట్రానికి అవసరమని వివరిస్తూ వ్యాపార సముదాయాలలో తిరుగుతున్నప్పుడు ప్రజల్లో విశేష స్పందన వచ్చిందని తెలిపారు. మన రాష్ట్రానికి జైలు జీవితం గడిపిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టం అన్నారు .అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా అమరావతి రాజధాని అంటూ అన్ని జిల్లాల నుండి మట్టి నీళ్లు సేకరించి అమరావతి శంకుస్థాపన చేస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పేరుతో విచ్ఛిన్నం చేశారని తెలిపారు. ఎంతోమంది పేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్ కూడా రద్దు చేయడం దురదృష్టకరమన్నారు ఈ కార్యక్రమంలో నగర్ ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, జింక శ్రీనివాసులు, జయరామిరెడ్డి ,పిచ్చయ్య, నబి కోట శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి ,నగేష్ ,మురళి యాదవ్ ,రవి శంకర్ యాదవ్ ,అయ్యవారు యాదవ్, సుధాకర్ ,నాసర్ అలీ, ఇమ్రాన్ ,రాజు యాదవ్ ,పాలకొండ దేవస్థానం మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి ,చెన్నారెడ్డి ,నాగ సుబ్బారెడ్డి ,ఈశ్వరయ్య ,గంధం లక్ష్మణుడు ,హరినాథ్ రెడ్డి ,నాగిరెడ్డి ఓబుల్ రెడ్డి, వెంకటేష్ ,వెంకటసుబ్బయ్య ,మురళీమోహన్ ,మహిళా నాయకురాలు స్వర్ణలత ,మీనాక్షి, రామలక్ష్మమ్మ ,అమరావతి ,శ్రీదేవి, దేవి, మల్లేశ్వరి ,ఉమాదేవి ,చెన్నమ్మ ,డివిజన్ బాధ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ కార్యకర్తలను హెల్పర్స్‌ను, నాయకులను అర్ధరాత్రి ఇండ్లకు వెళ్లి అరెస్టులుచేయడం దారుణం




**భీమవరం, జనవరి 22 (శ్రీచక్ర) :**

అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం, సిపిఐ, ఫార్వర్డ్‌బ్లాక్, ఎం.సి.పి.ఐ(యు) , తెలుగుదేశం, జనసేన, ప్రజాసంఘాలు ఆద్వర్యంలో అంబెద్కర్ సెంటర్‌లోసోమవారం రాస్తారోకో నిర్వహించారు . తమ న్యాయమైన కోర్కెలు పరిస్కరించమని విజయవాడ వెల్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను హెల్పర్స్‌ను, నాయకులను అర్ధరాత్రి ఇండ్లకు వెళ్లి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిరస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బి.బలరాం మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించమని గత 42 రెండురోజుగాయ శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తూ ఈ రోజు ముఖ్యమంత్రి గార్కి తమ గోడును వినిపించుకోవడానికి శాంతియుతంగా బయల్దేరిని అంగన్‌వాడీలను అర్ధరాత్రి మగపోలీసులను పంపి అరెస్టులు చేసి స్టేషన్లకు తరలించారు. దాడులకు దిగారు. ఆడపడుచుల్ని అక్కలు, అమ్మలు, తల్లులు అని చెప్పే జగన్ మోహన్ రెడ్డిగారు వారిని అదరించడంపోయి అరెస్టు చేయడమంటేఇది చాలా దారుణం, హేయమన చర్యల అని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులు చేసిన నాయకులను, కార్యకర్తలను అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎస్మా ప్రయోగాన్ని రద్దు చేయాలి,అంగన్‌వాడీలకు జీతాల పెంపు, గ్రాడ్యుటి పెంపు, శెలవులు తదితర న్యాయమైన కోర్కెలు పరిస్కరించాలని ఐసిడిఎస్‌ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు.అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా నాయకురాలు డి.కళ్యాణి మాట్లాడుతూ దుర్మార్గంగా అర్ధరాత్రి 2గంటలకు టెంటో నిరవదిక చేస్తున్న మహిళలని చూడకుండా కరెంటు ఆప్ చేసి రోడ్లు మీద ఈడ్చుకుంటూ తీసుకువెళ్ళారని అవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డిగార్కి ఒక్కటే అడుగుతున్నాం అక్క చెల్లిల్లు కంటనీరు పెడితే చూడలేని మీరు అంగన్‌వాడీ సోదరీమనులను మగపోలీసులు రోడ్లుమీద ఈడ్చుకుంటూ బస్సుల్లో కుక్కారు వీరు మీ అక్కా చెల్లిల్లు కాదా అని ప్రశ్నించారు. అరెస్టు చేసిన వార్ని వెంటనే విడుదల చేయాలి, అంగన్‌వాడీలను వెంటనే చర్చలకు పిలవాలి వారి కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జల్లా సమితి కార్యదర్శి కోనాల భీమారావు, ఫార్వర్డ్ బ్లాకు నాయకులు లంకా కృష్ణమూర్తి గార్లు మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో పనిచేస్తూ భవిష్యత్ తరాన్ని తీర్చి దిద్దే అంగన్‌వాడీల పట్ల ఈ విదంగా వ్యవహరించడం తగదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిస్కరించాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వాసుదేవరావు,పట్టణ ప్రజల సంక్షేమ సంఘం నాయకులు ఎం.వైకుంఠరావు, ఎఐటియుసి నాయకులు చెల్లబోయిన రంగరావు, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు జక్కంశెట్టి సత్యనారాయణ,బి.జార్జి, కౌలురైతు సంఘం నాయకులు ఎం. రామాజంనేయులు,కెవిపిఎస్, ఐద్వా నాయకులు, సిపిఐ,ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీల నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాదిమంది ప్రజల నోటి వెంట రామనామ జపం





- రామనామం చాలా బలమైనది.. రక్షించేది
- క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, జనవరి 22 (శ్రీచక్ర) :**

అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో దేశంలో కోట్లాదిమంది ప్రజలు రామనామం జపిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని క్షత్రియ యూత్ స్థానిక అడ్డ వంతెన వద్ద సోమవారం భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముందుగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భారీ అన్న సమారాధనను ప్రారంభించి మాట్లాడారు. నేడు దేశమంతటా కూడా కోట్లాదిమంది ప్రజలు రామనామం జపిస్తూ పునీతులవుతున్నారని అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం, రాముడి విగ్రహ ప్రతిష్ట కోసం ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న దేశ ప్రజల మనోభావాలను గౌరవించి అయోధ్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రామ మందిరం నిర్మించుకోవడం, బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరుపుకోవడం తో దేశంలోని కోట్లాదిమంది ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని అన్నారు. రామనామ జపం ఎంతో బలమైనదని, ప్రజలను రక్షించేదని, ప్రజలంతా ఐకమత్యంతో ఉండేలా ఆశీస్సులు ఇచ్చేదని అన్నారు. రాముడు అయోధ్యలోనే కాదు ప్రతి చోట ఉన్నాడని తెలియజేస్తూ క్షత్రియ యూత్ ఇటువంటి పుణ్య కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. అన్ని యుగాలలో కూడా రాముడు ఆదర్శంగా ఉన్నారని తెలిపారు. రాముడు చూపిన బాటలోనే ప్రతి హిందువు కూడా నడుచుకుంటూ కుల, మత, ప్రాంతాలకు, ఆచారాలకు అతీతంగా అందరితో ఐక్యమత్యంతో ముందుకు సాగుతున్న సమాజాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. రాముడు పితృ వాక్య పాలకుడు, ఏకపత్నివృతుడు గా సనాతన ధర్మాన్ని సమాజానికి ఆదర్శంగా చూపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ యూత్ నాయకులతో పాటుగా ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, గాదిరాజు సుబ్రహ్మణ్య రాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ వర్మ, గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, గొట్టుముక్కల పద్మరాజు,ఏ ఎస్ రాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కొప్పర్తి వీర రాఘవులు, కొట్టి కుటుంబరావు, కైలా పాండురంగారావు, కొల్లి ప్రసాద్, చెల్లబోయిన సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థికాభివృద్ధే జగన్ లక్ష్యం





- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం, జనవరి 22 (శ్రీచక్ర) :

ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలను అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగా ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో 17వ వార్డులో డ్వాక్రా మహిళ సిహెచ్ సుధారాణి పేపర్ ప్లేట్ మిషన్ ఏర్పాటు చేసుకుంది. ఈ మిషన్‌ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సభ్యులకు సుస్థిర జీవనోపాధి కల్పించాలనే లక్ష్యం లో భాగంగా జగనన్న మార్ట్ లు,ఈ మార్ట్ లు,అర్బన్ మార్కెట్ లు ,చేయూత జీవనోపాధి యూనిట్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ వడ్డీకి రుణం పొంది యూనిట్ ఏర్పాటు చేసుకున్న సుధారాణిని ఆయన అభినందించారు. టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ కృపామణి,సీఎంఎం సి హెచ్ నానిబాబు, సిఓలు సంతోషమ్మ,జయకృష్ణ,పెద్దింట్లమ్మ, డిఆర్పి ఉమ, సమాఖ్య ఆర్పీలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా భీమవరంలో భారీ వేడుకలు





భీమవరం, జనవరి 22 (శ్రీచక్ర) :

అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా, సోమవారం భీమవరం పట్టణంలో కోలాహలంగా వేడుకలు నిర్వహించారు. భీమవరం వన్ టౌన్ లోని అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా కొత్త చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో వాహనదారులకు, ప్రయాణికులకు పులిహోర, లడ్డులు ప్రసాదం పంపిణీ చేశారు. ఇదే సందర్భంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సమయంలో బాణసంచా కాల్చారు.అయోధ్యలో జరిగే ఈ మహోత్సవాన్ని స్క్రీన్ టీవీ ద్వారా ప్రజలు వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. ముందుగా జరిగిన పూజా కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ ఉభయగోదావరి జిల్లాల సంచాలక్ మంతెన రామచంద్రరాజు, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పురిగళ్ళ రఘురాం, ఆధ్యాత్మికవేత్త బొండా వెంకటేశ్వరరావులు విచ్చేసి మాట్లాడుతూ 500 సంవత్సరాలుగా హిందువుల కన్న కలలు సాకారం అవుతున్న సందర్భంలో, ఈ ఉత్సవాలు పండుగ వాతావరణం దేశమంతా నెలకొని ఉందని, ఈరోజు అంతా రామనామ స్మరణ చేస్తూ, ఆ శ్రీరామచంద్రుని ఆశీస్సులు అందరూ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త చంద్రశేఖర్ గుప్తా, కొత్త అయ్యప్ప స్వామి, చెక్క భాస్కర్ గుప్తా, పత్రిపాటి శ్రీనివాస్, కృష్ణ చౌదరి(గోవా) గని రెడ్డి శివ, అల్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్తే పరేడ్‌కి జిల్లా వాసి కొత్తపల్లి వినోద్



దెందులూరు, జనవరి 22 (శ్రీచక్ర) :

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేదీన ఢిల్లీలో నిర్వహించే పరేడ్ లో యోగాసనాలు ప్రదర్శించేందుకు ఏలూరు జిల్లా దెందులూరు వాసికి అవకాశం దక్కింది. ఆయు ష్మాన్ భారత్, ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో భాగంగా కొప్పాక ప్రభుత్వ ఆయు ర్వేద వైద్యశాలలో యోగా శిక్షకుడిగా వ్యవహరిస్తున్న కొత్తపల్లి వినోద్ కి ఈ అవకాశం ఇచ్చారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సాధిక్ ఖాన్ సోమవారం ఉత్త ర్వులు జారీ చేశారు. రిపబ్లిక్ డే పరేడ్లో కొత్తపల్లి వినోద్ కుమార్ యోగా ప్రదర్శన ఇవ్వనున్నారు.

## కేథవరం రామాలయంలో గ్రామస్తులు పూజలు



దెందులూరు, జనవరి 22 (శ్రీచక్ర) :

అయోధ్యలో దేశంలోనే అతిపెద్ద రామాలయాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్ట సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో దెందులూరు మండలం పోతునూరు శివారు కేథవరం గ్రామంలో రామాలయంలో టిడిపి నేత జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ తో పాటు గ్రామస్తులు ఆధ్వర్యంలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్సిడి స్క్రీన్ ద్వారా హయోధ్యలో జరిగే రామ మందిర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ భక్తి శ్రద్ధలతో తిలకించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 రద్దు చేయాలి

- కొవ్వలిలో భూ యజమానులకు అవగాహన కార్యక్రమం




దెందులూరు, జనవరి 22 (శ్రీచక్ర) :

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 రద్దు చేయాలని వాటి వల్ల కలిగే నష్టాల గురించి మండలంలోని కొవ్వలి గ్రామంలో ప్రజలకు ఏలూరు బార్ అసోసియేషన్ సభ్యులు అవగాహన కల్పించారు. ఈ యాక్ట్ ప్రజా వ్యతిరేక చట్టం అని ప్రజలు దీనివల్ల ఎంతో నష్టానికి గురవుతున్నారని ఈ యాక్ట్ వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ అడ్వకేట్ వెలగపూడి వెంకటేశ్వరరావు, ఏలూరు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిడి ప్రసాద్, తిగిరిపల్లి సుబ్బారావు, బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ వర ప్రసాదరావు, సభ్యులు జి వెంకటరమణ, కసుకుర్తి రామకృష్ణ, కొవ్వలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం



- కిర్లంపూడి మండలం జయహో బిసి సభలో జోతుల నెహ్రూ

కిర్లంపూడి, జనవరి 22 (శ్రీచక్ర) :

బీసీల అభివృద్ధికి బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండల జయహో బిసి సభను జగపతినగరం గౌరీ శంకర్ల ఆలయ ప్రాంగణం లో కిర్లంపూడి మండల టిడిపి. అధ్యక్షులు చదరం చంటిబాబు ఆధ్వర్యంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు సూరిశెట్టి వెంకట శివ అధ్యక్షతన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా రాష్ట్ర పెరిక సాధికారక సమితి కన్వీనర్ వనపర్తి బద్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత కూడు గుడ్డ నీడ నినాదంతో అన్న నందమూరి తారక రామారావు బీసీల అభ్యున్నతికి రాజకీయ భవిష్యత్తుకి బాటలు వేశారని పక్కా ఇల్లు నిర్మించి సుఖంగా జీవించే విధంగా చేశారని చంద్రబాబు మరింత ముందు అడుగు వేసి బీసీ కార్పొరేషన్ తీసుకువచ్చి వాటి ద్వారా రోడ్లు మౌలిక వసతులు విదేశీ విద్యా విధానాన్ని తీసుకొచ్చారని అన్నారు. కానీ ఈ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత బీసీలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నారని అన్ని పథకాలు రద్దు చేశాడని తీవ్రంగా విమర్శించారు. మళ్లీ బీసీల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్ కుమార్, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు మంగరాతు రామకృష్ణ, గోడె బాల, కంట శ్రీను, గుడాల రాంబాబు, కంచుమర్తి రాఘవ, రాయుడు బాబురావు, అత్తిలి వీరబ్రహ్మం రాయవరపు శ్రీనివాస్, కాళ్ళ వెంకటేష్, గరగ గోవిందు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదాతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



దెందులూరు, జనవరి 22 (శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ప్రత్యేక హోదా రావాలన్నా పోలవరం పూర్తి కావాలన్నా అమరావతి రాజధాని ఉండాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అటు కేంద్రంలోనూ ఇటు ఆంధ్రప్రదేశ్లోనూ కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా అధికారంలోకి వచ్చి తీరుతుందని దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డివిఆర్కే చౌదరి అన్నారు. సోమవారం పోతునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడటం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బిజెపి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని నష్టపోతామని తెలిసినప్పటికీ ఇచ్చిన మాట కట్టుబడే కుటుంబమే సోనియా గాంధీ కుటుంబమని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ప్రధానిగా రాహుల్ గాంధీ అవడం తధ్యమని దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డివిఆర్కే చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ మాజీమంత్రి కొల్లు రవీంద్రను కలిసిన మైనార్టీ బీసినేత యాట్ల

- మైనార్టీ బీసిలకు రామచంద్రపురం టీడీపీ టిక్కెట్ కేటాయించాలి
- టీడీపీ టిక్కెట్ కోసం యాట్ల ప్రయత్నం






రామచంద్రపురం, జనవరి 22 (శ్రీచక్ర) :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటి చేయడానికి ఆశావాహులు రోజురోజుకు పెరుగుతున్నారు.దీంతో రామచంద్రపురం నియోజకవర్గం మైనార్టీ బీసి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు తాజాగా తెరపైకి వచ్చారు. ఈమేరకు నాగేశ్వరరావు సోమవారం ఈవియాన్ని తెలిపారు. ఈసందర్భంగా యాట్ల మాట్లాడుతూ తాను మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ను కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన స్వగృహం నందు మర్యాద పూర్వకంగా సోమవారం ఉదయం కలవడం జరిగిందన్నారు. అనంతరం రామచంద్రపురం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం తాను ప్రయత్నం చేస్తున్నానని తనది రాజకీయ కుటుంబం అని నియోజకవర్గం లో మైనార్టీ బీసీలు ఓటు బ్యాంకు దాదాపు 49, వేలు వరకూ ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు.మా సంఘం ఓటు బ్యాంకు తో బాటు నియోజకవర్గం లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు తనకు మద్దతు ఉంటుందని చెప్పినట్లు తెలిపారు.కావున టికెట్ విషయంలో మీయొక్క సహాయ సహకారాలు అందించాలని ఈసందర్భంగా రవీంద్ర ను కోరడం జరిగిందని యాట్ల తెలిపారు. దీంతో తాను చెప్పిన విషయం విని సానుకూలంగా స్పందించి రవీంద్ర రామచంద్రపురం నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానని చెప్పినట్లు యాట్ల తెలిపారు.అయితే రానున్న రోజుల్లో రామచంద్రపురం టీడీపీ టిక్కెట్ విషయంలో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మైనార్టీ బీసీలకు కేటాయిస్తే తాను పోటి చేయడానికి సిద్దంగా ఉన్నట్ల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## శిరోముండనంబాధితులకు కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని ధర్నా



● రామచంద్రపురం తహశీల్దార్‌కి వినతి పత్రం

**రామచంద్రపురం, జనవరి 22 (శ్రీచక్ర) :**

శిరోముండన బాధితులకు తక్షణమే కులధృవీకరణ పత్రాలను మంజూరు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈమేరకు సోమవారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత ఐక్య పోరాట వేదిక కన్వీనర్ వి. భీమా శంకర్, కో కన్వీనర్లు సి. హెచ్. వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ వెంకటాయపాలెం శిరోముండనం బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు ప్రకటించిన రెవిన్యూ అధికారులు శిరోముండనం బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని అన్నారు. ఈ జాప్యానికి కారణం ఈ కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు రెవిన్యూ యంత్రాగాన్ని పావులుగా వాడుకుంటున్నాడని. రెవిన్యూ అధికారులు తోట త్రిమూర్తులకు కొమ్ము కాస్తున్నారనిఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలు నుండి పిల్లల చదువు కోసం శిరోముండనం బాధితులు కుల ధ్రువీకరణ పత్రాలు అడిగిన రెవిన్యూ కార్యాలయలు చుట్టూ చెప్పులు ఆరిగిపోయాల తిరిగిన ఇవ్వడం లేదనిఅన్నారు. శిరోముండనం బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తే తోట త్రిమూర్తులుకు ఎక్కడ శిక్షపడిపోతుందో అనే భయంతో 28 సంవత్సరాల నుండి అనేక ప్రభుత్వాలను ,ప్రభుత్వ యంత్రాగాన్ని ,రెవిన్యూ అధికారులను డబ్బుతో కొంటూ కేసును నీరుకార్చుతున్నాడనిఅన్నారు. శిరోముండనం బాధితులకు తోట త్రిమూర్తులు అన్యాయం చేస్తే, కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులును రెవిన్యూ అధికారులు అమలు చేయాలని,శిరోముండనం బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రామచంద్రపురం తహాశీల్దార్ కి తమ డిమాండులతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంటపల్లి రామకృష్ణ, చల్లాపూడి పట్టాభి, అంబటి కృష్ణ, గుబ్బల శ్రీను, రాజా రెడ్డి, రామయ్య,టి. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా కులగణన సర్వే చేయాలి

● కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, జనవరి 22 (శ్రీచక్ర) :**

అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కులగణన సర్వేను శ్రీకారం చుట్టారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని సచివాలయాల్లో ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వేను పరిశీలించ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి సామాజిక సాధికారతకు పెద్దపీట వేసి చారిత్రాత్మకంగా నిర్ణయం తీసుకుందన్నారు. 100 సంవత్సరాల తర్వాత కులగణన నిర్వహిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. సర్వే పారదర్శకంగా చేసేందుకు వేలాది మంది సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లతో పాటు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలతో పాటు ఉన్నత చదువులు ఉపాధి ఉద్యోగం కల్పనకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఈ కులగణన సర్వే ఉపయోగ పడుతుందన్నారు. సర్వేలో సేకరించే వివరాలను గోప్యతతో పాటు భద్రంగా ఉంచటం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాలకు మరింత మేలు కల్పించెందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ఈనెల 19వ తేదీ నుండి మొదలైన 28వరకు ఇంటింటి సర్వే వివరాలను దోషాలు తప్పులు లేకుండా వేగంగా సేకరించడం జరుగుతుందని అన్నారు. అందుబాటులేని ప్రజలు సర్వేకు త్వరగా తమ యొక్క నివాసాలకు చేరుకొని మంచి అవకాశన్ని సధ్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సునీల్ కుమార్ వార్డు వాలంటీర్స్ సచివాలయం సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఊరూరా రాములోరి ఉత్సవాలు













- పలుచోట్ల బారీ అన్నదాన సమారాదనలు
- సాయంత్రం సోభాయమానంగా దీపారాధన కార్యక్రమాలు
- రామనామ స్మరణతో మార్మోగిన పల్లె ప్రాంతాలు

**రామచంద్రపురం, జనవరి 22 (శ్రీచక్ర) :**

అయోధ్యలో బాల రాముడి దివ్య ప్రతిష్ట మహోత్సవ సందర్భముగా రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతీ పల్లెలో రామనామ స్మరణతో మార్మోగాయి. శోభాయ మానంగా రాములోరి శోభాయాత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దక్షిణ కాశీగా పేరొందిన ద్రాక్షారామం శ్రీ మాణిక్యం సమేత, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ రాములోరి శోభాయాత్ర శ్రీ రామనామ జపంతో ఘనంగా నిర్వహించారు. అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వందలాది సంవత్సరాలుగా వేచి చూసిన ఉదయం రానే వచ్చింది అంటూ ఇంటింటా వాడవాడలా ప్రజల మనసులోంచి రామనామం తో పెల్లు ఉబికింది. పసిపాపల దగ్గర నుంచి పండు ముసలి వరకు రామనామ జపంతో తన్మయంతో ఉగుతూ ఉరురా సంబరాలు జరిపారు. రామ సహిత అనుమ జండాలతో కాషాయవర్ణం కనువిందు చేసింది. ప్రతి గుడి, ప్రతి ఇల్లు ప్రతి దుకాణం ఓరమ శ్రీరామ అంటూ జెండాలు, భజన బృందాలు,గ్రామ సంకీర్తనతో శ్రీరామ జయము, జయము అంటూ మేళ తాళాలతో ఊరేగింపులతో ఘనంగా ఏర్పాటు చేశారు అనంతరం మేడిశెట్టి శ్రీ మసేన్ వైష్ణవి వెంచర్స్ లో అన్న సమారాధన ఏర్పాటు చేశారు భక్తులు భారీగా తరలివచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**హసన్ బాధ గ్రామంలో..**

హసన్ బాద గ్రామంలో శివాలయం వద్ద వేంచేసి యున్న శ్రీ సీతా రామాలయం వద్ద ఈరోజు భక్తుల సమూహంగా రాములవారి ఉత్సవమూర్తులను భజన బృందంతో పల్లకిలో ఊరేగింపుగా గ్రామ ప్రదక్షణ చేసి అనంతరం శ్రీసీతా రాములవారికి ఉండి వీరభద్రశర్మ బ్రహ్మత్వంలో కాల్దారి బ్రహ్మాజీ- జయలక్ష్మి దంపతులు యజమానులుగా పూజా కార్యక్రమాలు నిర్వర్తించి భక్తులు తెచ్చిన ప్రసాదాలు నివేదన చేసి భక్తులందరూ సామూహికంగా రామనామ సంకీర్తన చేసారు. అనంతరం శ్రీ భీమేశ్వర భజన బృందం హసన్ బాద వారిచే భజన కార్యక్రమం జరిగింది. భక్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గ్రామ భక్తులు రామాలయంలో దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చోడిశెట్టి బద్రరావు, బొల్లం సత్తిరాజు, కాకిలేటి రాంబాబు, పచ్చిపాల రామూర్తి, యేరుబండి చిన సత్యనారాయణ,గొల్లపల్లి సుబ్బారాయుడు అండ్ బ్రదర్స్, గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**బారీ అన్నదాన సమారాదన..**

కార్యక్రమం పురస్కరించుకుని రామచంద్రపురం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో బారీఎత్తున అన్నదానకార్యక్రమాలు జరిగాయి కాజులూరు మండలం శీల గ్రామంలో మముందుగా స్థానిక రామాలయంలోభక్తి శ్రద్ధలతో పూజాకార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో సుమారు మూడువేల మంది భక్తులకు అన్న దానకార్యక్రమం నిర్వహించారు. అలాగే హసన్ బాద గ్రామంలో కూడా బారీఎత్తున అన్బియీ దాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం అయాచోట్ల దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో సోమవారం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రామనామ జపంతో పురవీధుల్లో సైతం కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు.

## వింగ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 55 కుటుంబాలకు నిత్యావరాలు పంపిణీ

**బాపట్ల జిల్లా, జనవరి 22 (శ్రీచక్ర) :**






బాపట్ల జిల్లా లోని చిన్నగంజాం మహాలక్ష్మి కాలనీ, కడవ కుదురు,మున్నం వారి పాలెం, కొత్త పాలెం, సోపిరాల, కడవకుదురులో ఉంటున్న దివ్యాంగులు, వృద్ధులు,వితంతువులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 55 కుటుంబాలకు ఒంగోలు వింగ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రెసిడెంట్ చింతపల్లి. రామకృష్ణ ఆద్వర్యంలో సోమ వారం నిత్యావసరాలు బియ్యం చింతపండు కందిపప్పు నూనె వింగ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ గుడివాడ బాబ్జి, చిన్నగంజాం వింగ్స్ ఇంచార్జ్ సి. హెచ్. కళ్యాణ్ కుమార్ పంపిణీ చేశారు. ప్రతీ నెలా 405 కుటుంబాలు కుష్ఠు,క్యాన్సర్, ఎయిడ్స్, దివ్యాంగులు అనాధలైన చిన్నారుల కుటుంబాలకు బాపట్ల, వేటపాలెం, చిన్నగంజాం, ఒంగోలు, దర్శి ప్రాంతాలలో సాయం అందిస్తున్నామని ప్రాజెక్ట్ మేనేజర్ మేనేజర్ గుడివాడ బాబ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున రావు వాలంటీర్స్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాల రాములవారి అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట



**ఒంగోలు టౌన్, జనవరి 22 (శ్రీచక్ర) :**

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని బాల రాములవారి అయోధ్య లో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు త్రిపురాంతకం మండలం లోని ఆంజనేయ స్వామి గుడి ఎర్రగొండపాలెం మండలంలోని గోల విడిపి గ్రామంలో గ్రామంలో మహోత్సవ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. పెదబోయినపల్లి గ్రామంలో శ్రీ రాములవారి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఎనుముల నాగేశ్వరరావు మాట్లాడుతూ అయోధ్యలోని 550 సంవత్సరాల బాల రామని విగ్రహ ఆలయ ప్రతిక్షించడం ఎంతో భారతదేశానికి గర్వ కారణమని రామరాజ్యంలో అందరూ సుఖ సంతోషాలతో ఉంటారని స్మరించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ బందెల నరసయ్య ఎర్రగొండపాలెం మండల బిజెపి అధ్యక్షుడు సూర్య నారాయణ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఎం ప్రతాపరెడ్డి బొంత బాధరాయ్ గౌడ్ మేక్ ఇన్ ఇండియా కన్వీనర్ బిజెపి నాయకులు ఆంజనేయులు రాజు బిజెపి కార్యకర్తలు ప్రజలు అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ఠామహోత్సవం

- శ్రీరామనామ స్మరణతో పులకించిన భక్తగణం

ఒంగోలు టౌన్, జనవరి 22 (శ్రీచక్ర) :



అయోధ్య శ్రీ రామ మందిరంలో బాల రాముని ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా నగరంలోని వాడవాడల ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు, శోభాయాత్రలు, స్కూల్ విద్యార్థుల ర్యాలీ, నృత్యనాటికలు, సంగీత కార్యక్రమాలు, కలశ, రథ యాత్రలు సమాజంలోని హిందువులను ఐక్యం చేశాయి. జైశ్రీరామ్ అనే నినాదాలు చేస్తూ భక్తులు ఆనందపరవశు లైనారు. వందల సంవత్సరాల కల సాకారమైన వేళ అయోధ్యలో భవ్య దివ్య రామ మందిర నిర్మాణం సోమవారం అభిజిత్ లగ్నంలో రాములల్ల విగ్రహాన్ని దేశ ప్రధాని మోదీ ప్రారంభించి ప్రత్యేక పూజలు చేసిన సందర్భాన్ని దేశవ్యాప్తంగా హిందువులందరూ అయోధ్య దీపావళిని జరుపుకున్నారు ప్రతి ఇంటా శ్రీరామ జయరామ జయజయరామ అనే తారక మంత్రాన్ని పఠించారు. సాయంత్రం దీపాలు వెలిగించి అయోధ్య దీపావళిని ఘనంగా జరుపుకున్నారు అయోధ్య లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట ద్వారా హిందువుల పండుగలకు మరో పండుగ జత అయినది. ఒంగోలు నగరంలో ఒకరోజు ముందు నుండే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 21వ తేదీ ఆదివారం ఉదయం మార్వాడి కుటుంబాలు నగరంలో కలశ శోభాయాత్రను స్థానిక బండ్ల మెట్ల సెంటర్ నుండి మంగమ్మ కాలేజీ వరకు నిర్వహించారు. మరియు అమలనాధుని వారి వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఆగమ శాస్త్ర ప్రకారం పండితులు నిర్వహించారు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబాల వారు కళ్యాణ మహోత్సవాన్ని తిలగించి పులకితులైనారు. స్థానిక ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం నందు విద్యార్థులకు చిత్రలేఖనం దేశభక్తి గీతాలు కవితా రచన శ్రీరాముని వేషధారణ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి కానుకలను బహుకరించారు. సాయంత్రం గడియారం వారి వీధి లోగల అనంత కోదండ రామస్వామి దేవాలయం వద్ద నుండి వెండి రథముపై శ్రీ సీతారామ లక్ష్మణ స్వాములను ఊరేగింపుగా భజన కోలాట బృందాలు శ్రీరాముని కీర్తిస్తూ గీతాలు ఆలపించుచుండగా జైశ్రీరామ్ అనే నినాదాలు మిన్నంటుచుండగా భక్తులు స్వామి వారి రథాన్ని జైశ్రీరామ్ నినాదాలతో పప్పు బజారు దక్షిణం బజారు మీదుగా గీతా మందిరం వద్దకు తీసుకువచ్చారు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలను నిర్వహించారు డాక్టర్ పోలూరి కృష్ణ వాసు శ్రీకాంత్ నేతృత్వంలో శ్రీరామ చరితను నృత్య రూపకంగా ప్రదర్శించారు స్థానిక లాయరు పేట షిరిడి సాయి మందిరంలో నళిని ప్రియా నృత్య నికేతన విద్యార్థులు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని అత్యద్భుతంగా ప్రదర్శించారు చిన్నారులు శ్రీరాముని గీతాలను కీర్తనలను పాడారు. 22వ తేదీ సోమవారం అత్యంత శు భ ఘడియలలో అయోధ్యలోని బాల రాముని ప్రతిష్టా కార్యక్రమాలను వీక్షించే విధంగా పలు దేవాలయాల్లో పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేసి భక్తులకు బాల రాముని దర్శనం చేయించారు స్థానిక గాంధీ రోడ్డు బంగారు వ్యాపార సముదాయాల వద్ద శ్రీ అనంత కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణం వద్ద విశాలమైన వేదికపై శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు స్వామి వారి కళ్యాణాన్ని దర్శించడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్థానిక గాంధీ రోడ్డు పెండ్యాల వారి సత్రం వద్ద శ్రీ సీతారామ పూజా కార్యక్రమాలను నిర్వహించారు గుర్రం వారి వీధిలోని కోదండరామ స్వామి దేవస్థానంలో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి ఆలయమునకు విచ్చేసిన భక్తులకు అయోధ్య నుండి బాలరాముని ప్రతిష్ట మహోత్సవాలను దర్శింపజేశారు గద్దలగుంట రామాలయం వద్ద శోభాయాత్రను అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు సంతపేట వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులకు అయోధ్య పట్టాభిషేక మహోత్సవాన్ని పెద్ద స్క్రీన్ ఏర్పాటుచేసి ప్రదర్శించారు ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలో స్థానిక భగీరథ సెంటర్ వద్ద ప్రత్యేక పందిరివేసి శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం గాంధీ రోడ్డులో శ్రీ అనంత కోదండ రామస్వామి వారి దేవస్థానము నుండి కల్యాణ రాముని వెండి రథం ప్రతిష్ట చేసి నగరంలోని పలు వీధుల గుండా స్వామి వారిని ఊరేగింపుగా ఉత్సవం నిర్వహిం చారు. సమరసత సేవా సంస్థ మహిళా విభాగం నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు కాషాయ వస్త్రాలు ధరించి జైశ్రీరామ్ అంటూ గాంధీ రోడ్డు వరకు యాత్రను నిర్వహించారు. బండ్లమెట్టలోని చందమామ శ్రీవాణి స్కూల్ విద్యార్థులు వాసవిక్లబ్ ఒంగోలు సిటిజెన్స్ మరియు వాసవిక్లబ్ ఒంగోలు సహ కారంతో శ్రీసీతారాములు ఆంజనేయుని వేషధారణతో కాషాయ జెండాలను పట్టుకొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పార్వతమ్మ గుడి పివిఆర్ గర్ల్స్ హై స్కూల్ గాంధీ రోడ్ తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహిం చారు. అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంతో ప్రజలలో ఆధ్యాత్మిక భావనలతో పాటు ఐక్యత సఖ్యత పెరిగాయ అనడంలో సందేహం లేదు.

## జగనన్న సంక్షేమానికి ప్రతిపక్షం వక్రభాష్యాలు





- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- అప్పారావుపాళెంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రజలు
- ప్రతి సమస్య పరిష్కారానికే సమస్య నమోదు పుస్తకం

ఆత్మకూరు, జనవరి 22 (శ్రీచక్ర) :

రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీతో పాటు మిగిలిన పార్టీలు కూడా వక్రభాష్యాలు చెప్పాయని, ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జగనన్న సంక్షేమ పథకాలనే మరింత నగదు అందచేస్తామని చెప్పుకుంటూ తిరుగుతున్నారని, ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం విజయీభవ యాత్రలో భాగంగా ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం గ్రామంలోఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అప్పారావుపాళెంలో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు పూర్తి చేసుకున్న పలు అభివృద్ధి పనులను, అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు అయిన ఆలయ నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామానికి వచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రచారరథం మీదుగా సాగిన విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే మేకపాటి ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తమ ప్రాంతానికి రావడంతో ఆహ్వానం పలుకుతూ ప్రభుత్వానికి జేజేలు పలికారు. తొలుత అప్పారావుపాళెం గ్రామ పంచాయతీలో పడమర ఎస్టీ కాలనీలో జడ్పీ నిధులు రూ.10లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న అంత్గరత సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. అదే విధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు అయిన రూ.39లక్షల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్డును ప్రారంభించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా ఎస్సీ కాలనీలో ఆంఝనేయస్వామి గుడి నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. పంచాయతీలో పేదలకు వైద్యసేవలు అందించేందుకు నిర్మాణం పూర్తి చేసుకున్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, నూతనంగా నిర్మించిన అంగన్ వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ప్రారంభించారు. రైతుల అభ్యున్నతి కోసం నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రాన్ని, ఓ దాత సహకారంతో గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయ భవనాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో 15 సంవత్సరాల తరువాత అప్పారావుపాళెం పంచాయతీలో ప్రజలు వైఎస్సార్సీపీకి మెజారిటి అందించారని, ప్రజలు మా పెట్టిన నమ్మకాన్ని వమ్ము కాకుండా ఆత్మకూరు నియోజకవర్గంలోనే అప్పారావుపాళెం గ్రామాన్ని మోడల్ విలేజ్ గా మారుస్తామని చెప్పామని, సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా అభివృద్ధి నిధుల కింద రూ.10 కోట్ల వరకు నిధులు అప్పారావుపాళెం పంచాయతీకి అందచేయడ, జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి తెచ్చిన వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థల ద్వారా సంస్కరణల ద్వారానే గ్రామ సుపరిపాలన సాధ్యమైందని, ప్రతి ఒక్కరిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రోత్సహించారని, ఊర్లను మార్చారన్నారు. ఒక్క అప్పారావుపాళెం పంచాయతీకే రూ.25 కోట్ల వరకు నిధులు అందచేయడం జరిగిందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల కింద రూ.18 కోట్లు అందచేయడం జరిగిందని, రోడ్లు, డ్రెయిన్ల కోసం సంవత్సరం రోజుల్లో రూ.40లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం జగనన్న శ్రమిస్తున్నారని, ఓటు వేసేందుకు వెళ్లే సమయంలో మీకు సంక్షేమం అందిందా లేదా, ప్రభుత్వం ద్వారా అందాల్సినవన్నీ మీ ఇంటికే వస్తున్నాయా లేదా అని ఆలోచించి ఓటు వేయాలన్నారు. అందరి ఆశీర్వాదంతో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పాలన మరింతగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

## 70 మంది చిన్నారులకు నంది అవార్డులు ప్రధానం





ఒంగోలు టౌన్, జనవరి 22 (శ్రీచక్ర) :

వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన చిన్నాలకు నంది అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా మరియు టిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని శర్మ కళాశాలలో జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనం జరిగినది శివ సాయి నాట్యాలయానికి చెందిన చిన్నారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. సుమారు 70 మంది చిన్నారులకు నంది. నటరాజ్. సరస్వతి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు బుచ్చిశ్వర్ రావు మాట్లాడుతూ.. కూచిపూడి నృత్యం ద్వారా అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చి,ఎంతో పేరు ప్రతిష్టలు సాధించిన చిన్నారులను ప్రోత్సహిస్తూ ఈ నంది అవార్డులు అందించామన్నారు. తమ సంస్థ ద్వారా దేశ వ్యాప్తంగా ఎన్నో వేల మందికి వివిధ కళా,సేవా, సాహిత్య, సామాజిక రంగాల్లో విశేష ప్రతిభ చూపిన వారికి ఈ పురస్కారాలు గత 15 ఏళ్ళుగా అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ.. కళలు సమాజాన్ని చైతన్యపరిచే దివిటీలన్నారు.ఈ చిన్నారు నృత్యం ద్వారా మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను తేటతెల్లం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొలకలూరి రవిబాబు జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ టి .రవికుమార్ శివ సాయి నాట్యమండలి గురువు శ్రీమతి కొప్పుల పావని చైతన్య. దోస్తీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ మహబూబ్. మహిళ నాయకురాలు మండవ లావణ్య. ఆళ్ళ సీతామాలక్ష్మి కోసూరి శ్రీదేవి .డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ మద్దాలి మాధవరావు. షేక్ నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ఓటరు లిస్టులు విడుదల చేసిన..జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



ఒంగోలు టౌన్, జనవరి 22 (శ్రీచక్ర) :

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సోమవారం కలెక్టరేట్ నందు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సమక్షంలో జిల్లా లోని ఎనిమిది నియోజకవర్గల కు సంబందించిన ఓటరు లిస్టుల జాబితా సి డీ విడుదల చెయ్యటం జరిగింది. ఈ జాబితా చాలా పరదర్శకంగా పొలిటికల్ పార్టీల తో ప్రతి వారం విక్లీ మీటింగ్ లు పెట్టి వారినుండి అభ్యంత రాలు,సూచనలు, సలహాలు ఇప్పటి వరకు తీసుకోవటం జరిగింది, రాజకీయ పార్టీల ఇచ్చిన ఫారం,6,7,8, దరఖాస్తుల మీద అభ్యన్తరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలిన చేసి ఓటరు లిస్టులు పారదర్శకంగా తయారు చెయ్యటం జరిగిందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఆర్ ఓ రామిశెట్టి శ్రీలత ఆర్డీవో విశ్వేశ్వరావు, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, ఎ ఈ ఆర్ ఓ లు తాసిల్దార్లు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, టీడీపీ స్వరూప్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ రసూల్, సిపిఎం రఘురామ్, అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నియోజకవర్గల వారిగా ప్రస్తుతం ఉన్న ఓట్లు యర్రగొండపాలెం..205300, దర్శి...223685, సంతనుతలపాడు..212357, ఒంగోలు..236292, కొండేపి..235866, మార్కాపురం...212070, గిద్దలూరు..237079, కనిగిరి...237057, ఒంగోలు పార్లమెంట్...1587349, ప్రస్తుతం విడుదల చేసిన ఓట్లు ఉన్నాయి.



# హౌసింగ్ శాఖలో భారీగా కుంభకోణం





- సంగం మెటీరియల్ గోల్మాల్పై నలుగురు హౌసింగ్ డిఈ విచారణ చేసిన ఫలితం శూన్యం ఉంటున్న లబ్ధిదారులు
- విజిలెన్స్ అధికారులచే విచారణ చేయాలి లబ్ధిదారుల డిమాండ్

**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 22 (శ్రీచక్ర) :**

సంగం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి మెటీరియల్ గోల్మాల్ అయిందని గత ఆరు నెలలుగా లబ్ధిదారులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడల్లా స్పందించిన అధికారులంతా ఆ శాఖ డీలను ఇప్పటికి నలుగురి చేత విచారణ జరిపించి ఎటువంటి న్యాయం చేయలేదని స్థానిక లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. సోమవారం స్థానిక లబ్ధిదారులంతా తమకు చెందిన కాలనీలు ముందుకు సాగడం లేదని మెటీరియల్ హౌసింగ్ శాఖ అధికారులు ఇవ్వడం లేదని అధికార పార్టీ నాయకుడు మెట్టు వాసుదేవ రెడ్డి గూడెంకు తాళాలు వేయడం జరిగింది. స్పందించిన హౌసింగ్ శాఖ డిఈతాళాలు స్వాధీనం చేసుకున్నారు.సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వం సిమెంటు పక్కదారి పట్టకుండా ఉంటుందని స్థానిక లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వపరంగా వెయ్యని 72 పక్క గృహాలు మొదట విడత మంజూర అయినాయి. వీటికి సంబంధించి. బేస్ మట్టం వరకు పనులు పూర్తయిన పక్కా గృహాలు 367పూర్తి జరిగి ఉన్నాయి. రూఫ్ లెవెల్ లో పూర్తయిన పక్కా గృహాలు 151. పునాదులు స్థాయిలో ప్రారంభమైన పక్కాకుహాలు.198. జరుగుతున్నాయి. స్లాబ్ నిర్మాణంలో 48. ఉన్నాయి. 15 ఇల్లుపూర్తయిపోయినాయి అని హౌసింగ్ అది కాదు తెలుపుతున్నారు.46. పూర్తి అయినాయి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 668. పక్కా గృహాలు మంజూరు అయినాయి. వీటికి సంబంధించి పునాది స్థాయిలో 96. బేస్ మట్టాలు పూర్తయిన గృహాలు. స్లాబ్ లెవల్ లో 29. 10 పక్కా గృహాలు పూర్త అయినాయి. వివిధ రకాల లో నిర్మాణం పనులు కొనసాగుతుఉన్నాయి. ప్రతి పక్కా గృహానికి సంబంధించి 6 నెలలగా ఎటువంటి ఎదుగు గృహ నిర్మాణం పనులు ఆగిపోయాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు. విజిలెన్స్ అధికారులు. చే విచారణ జరిపిస్తే న్యాయం జరగదు అంటున్న లబ్ధిదారులు. మండలంలోని పక్కా గృహాలకు సంబంధించిన ప్రభుత్వ సిమెంట్ నల్లబచారుకు తరలించిన విషయంపై రెవెన్యూ అధికారులు కానీ. విజిలెన్స్ అధికారుల ద్వారా నైనా కానీ. విచారణ జరిపితే హౌసింగ్ శాఖలో వాస్తవాలు బయటకు వస్తాయని స్థానిక లబ్ధిదారులంతా డిమాండ్ చేస్తున్నారు. ఒకే శాఖకు సంబంధించి విచారణ చేస్తే అధికారులే కుమ్మక్కు అయినారు తప్ప నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగలేదని లబ్ధిదారులంతా ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఒకే శాఖలో నలుగురు డీలు ఇప్పటివరకు విచారణ జరిపిన ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం ఎందుకు నిదర్శనమని లబ్ధిదారు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఇకనైనా స్పందించి సంఘం మండలంలో విచారణకు వేరే శాఖ అధికారులను ఏర్పాటు చేయాలని స్థానిక లబ్ధిదారులు కోరుతున్నారు.

## దేశమంతా పండుగలా బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్టాన

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- శ్రీరామ నామస్మరణలతో నువ్వురుపాడు సీతారాముల వారి దేవస్థాన శంఖుస్థాపన



**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 22 (శ్రీచక్ర) :**

హిందువుల్లో అత్యధికంగా పూజించే శ్రీరామచంద్రుని ఆలయ నిర్మాణం పూర్తయ్యి బాల రాముని విగ్రహ ప్రతిష్ట, ప్రాణప్రతిష్టా మహోత్సవాలు ఆయోధ్యలో జరగనుండడంతో దేశమంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ భక్తి పారవశ్యంలో ప్రజలంతా మునిగిపోయారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే మేకపాటి కృషితో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.10లక్షలతో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ఆలయ పూజారులు, గ్రామపెద్దలు, కాలనీవాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ఆలయ శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటికి, ప్రజాప్రతినిధులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవాలతో ప్రపంచమంతా భక్తిభావంతో నిండిపోయిందని, శ్రీరామచంద్రుని దీవెనలు ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలందరికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 58 దేవాలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందులో సోమవారం సీతారాముల వారి దేవస్థానం నిర్మాణాన్ని నువ్వురుపాడులో శంఖుస్థాపన కార్యక్రమాల ద్వారా ప్రారంభించుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిచిందని అన్నారు. జై శ్రీరాం జై శ్రీరాం అంటూ ప్రజలతో కలసి రామనామసంకీర్తన చేశారు.

## జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ రామనామ జపాలతో మారుమోగిన గూడూరు

- వైభవంగా గూడూరు టౌన్‌లో శోభాయ మానయాత్ర



**గూడూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**

అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని గూడూరు పట్టణంలో నరసింగరావుపేట రామాలయంలో, జానకిరాంపేట రామాలయంలో, గాంధీనగర్ విఘ్నేశ్వరాలయంలో, ఆంజనేయస్వామి ఆలయంలో, ఇందిరమ్మ కాలనీ ఆంజనేయ స్వామి ఆలయంలో గూడూరు అర్బన్ మండలాధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, సీనియర్ బిజెపి నాయకులు సంజీవ నాయుడు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్, గూడూరు అసెంబ్లీ కో కన్వీనర్ నరేంద్ర, టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, సాయి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు.. నంది మండలం రవీంద్ర రాజు, ఐ సురేష్ బాబులు అన్ని దేవాలయాల భక్తులు ఆధ్వర్యంలో రామనామ జపాలతో భజనలతోవైభవముగా శోభాయ మానయాత్ర సాగింది. అన్ని దేవాలయాల్లో రాముని విగ్రహానికి విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ,తిరుచ్చి ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక టవర్ క్లాక్ సెంటర్ నుండి జరిగిన శోభాయ మాన యాత్రలో బజారులోని వ్యాపారస్తులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్తు, బిజెపి నాయకులు పాల్గొన్నారు. శోభాయాత్ర మంగళ వాయిద్యాలు మహిళల కోలాటాలతో పట్టణ పురవీధులలో జై రామ జై జై రామ అంటూ రామ నామ జపం చేస్తూ పట్టణ పురవీధులలో సాగింది. ఈ యాత్రలో నిర్వహించిన కోలాటాలు, మంగళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, భక్తులు పూజా కార్యక్రమాల పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## స్పందన అర్జీలను అలసత్వం లేకుండా సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్



**తిరుపతి, జనవరి 22 (శ్రీచక్ర) :**

స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించిన గడువు లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్ధవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు డి ఆర్ ఓ పెంచల్ కిషోర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, కే.పి.శ్రీనివాస్, భవాని శంకర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు..**

రెవెన్యూ శాఖ - 75, పోలీస్ శాఖ - 9, పంచాయతి రాజ్-1, ఏ.డి సర్వే అండ్ లాండ్స్ -2,ఎస్.పి.డి.సి.ఎల్ - 2, మునిసిపల్ కమిషనర్ - 1, పి.డి.హౌసింగ్ - 2, ఎస్.ఈ ట్రాన్స్ కో - 3, జిల్లా ఉపాధి కార్యలయం -1, వెరసి మొత్తం 96 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు అందురు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## దళితుడుపై దాడి.. ఆసుపత్రి పాలు



**బాలాయపల్లి, జనవరి 22 (శ్రీచక్ర) :**

వ్యవసాయ కూలి పనులకు వెళ్లిన దళితుడు దార వెంకటయ్య పై దాడి చేయడంతో ఆసుపత్రి పాలై న సంఘటన మండలంలోని వాక్యం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు కథనం మేరకు అదే గ్రామానికి చెందిన కోలా నరేష్ అనే రైతుకు నిమ్మ చెట్లు తోవ్వే ఎందుకు ఉదయం 6 మంది కూలీలు వెళ్ళారు. అతను వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కొమ్మి నాగయ్య నాయుడు, కొమ్మి. శ్రీనివాసులు నాయుడులు కులం పేరుతో హర్ష పదజాలం వాడుతూ దాడి చేయడంతో స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో ఆయనతో కూలి పనులకు వెళ్లిన తోటి కూలీలు గూడూరు ఆసుపత్రికి తరలించారు.

**మాట్లాడితే చంపేస్తా..**

రాయ్ మీరు ఎమనుకుంటున్నారు.కూలి పనులు చేసుకునే వారు. వాడికి పనికి పోవద్దు అని చెప్పా ఎలా పోతారు.మీ అంతుచూస్తా... కారంచేడు తెలుసా మీకు అదే పరిస్థితి మీకు జరుగుతుంది. నా మాట మీరు వినకపోతే అందరిని చంపేస్తా. అంటూ పరుష పదజాలం వాడుతూ ఊగిపోయారు.

## నష్టపోయిన ఆక్వా రైతులను ఆదుకోవాలి

- సంవత్సరం పాటు విద్యుత్ చార్జీలను రద్దు చేయాలి
- కోట వాకాడు చిట్టమూరు మండలాల ఆక్వా రైతులు జి.శ్రీధర్‌రెడ్డి

**కోట, జనవరి 22 (శ్రీచక్ర) :**



మిచాంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోట వాకాడు చిట్టమూరు మండలాల ఆక్వా రైతులు జి.శ్రీధర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని కోట వాకాడు చిట్టమూరు మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవలన సంభవించిన మిచాంగ్ తుపాన్ వలన తమ రొయ్యలు గుంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో కోట తహసీల్దార్ పద్మావతి కి వినతిపత్రంను అందజేశారు.అనంతరం చిట్టమూరు మాజీ జెడ్పిటిసి వంకా.రమణయ్య,ఆక్వా రైతు నాయకులు జి.శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ఆక్వా రైతుల రొయ్యలు గుంటలు తెగిపోయాయని,కరెంట్ మోటార్లు, స్టార్టర్లు, ఏరియేటర్లు, జనరేటర్లు,ఫీడ్ మేతలు లాంటి వన్నీ తుపాన్ వరదలో కొట్టుకుని పోవడం జరిగిందని వాపోయారు. అదేవిధంగా ఇటీవలన సెంట్రల్ టీమ్ వారు కూడా వచ్చి పరిశీలించి పోవడం జరిగిందన్నారు.కానీ ఇప్పటివరకు ఎలాంటి నష్ట పరిహారం అందలేదని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్థిక సాయం అందించడమే కాకుండా ఒక సంవత్సరం పాటు కరెంట్ బిల్లులను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో కోట,వాకాడు,చిట్టమూరు మండలాల ఆక్వా రైతులు జి.శ్రీధర్ రెడ్డి,చిల్లకూరు.రవీంద్ర రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంకా.రమణయ్య,పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# బీసీలకు అగ్ర ప్రాధాన్యం, రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ టీడీపీ

- బీసీలకు ద్రోహం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి
- బీసీలంతా కలసికట్టుగా జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలి : మాజీ ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్

**కోట, జనవరి 22 (శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని తెదేపా గూడూరు నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మండిపడ్డారు.ఈ సందర్భంగా సోమవారం కోట పట్టణంలోని షాదీమంజిల్ లో తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల సురేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జయహెూ బీసీ సభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాశిం సునీల్ కుమార్ ను టీడీపీ నాయకులు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలకు పది శాతం రిజర్వేషన్ తగ్గించిందని తద్వారా పదహారు వేల మంది బీసీలకు అవకాశాలు లేకుండా చేసిందన్నారు.ఎనిమిది వేల ఎకరాల బీసీల అసైన్డ్ భూములను కూడా వెనక్కి తీసుకుందన్నారు.ఆదరణ పథకాన్ని రద్దు చేయడంతో పనిముట్లు అందలేదని అన్నారు.యాభై ఆరు కార్పొరేషన్లు రద్దు చేసిందని, జీవో 217 తీసుకొచ్చి మత్స్యకారుల వెన్నెముక విరగ్గొట్టిందన్నారు.జగన్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకు 'జయహెూ బీసీ' కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టినట్లు వెల్లడించారు. బీసీల కోసం ప్రత్యేక మేనిఫెస్టోను తెదేపా అధినేత చంద్రబాబు రూపొందించారని తెలిపారు. వైసీపీ పాలనలో ఎంతోమంది బీసీలను హతమార్చారని,బీసీలకు రక్షణ కరువైందని బీసీల రక్షణకై ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తున్నట్టు తెలిపారు. బీసీలు బలహీనులు కాదు.. బలవంతులన్నదే తెలుగుదేశం నినాదం అని పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశమే అని గుర్తు చేసారు.బీసీల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ చేసిన, చేయబోయే పలు కార్యక్రమాలు గురించి వివరించారు.అనంతరం కోట మండలం బీసీ నాయకులు కందలి బాలకృష్ణ యాదవ్,తీగల సురేష్ బాబులు మాట్లాడుతూ బీసీ కులాలకు మేలు జరగాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీలకు సముచిత స్థానం దక్కిందని, బీసీలకు రాజ్యాధికారం దక్కిందని, బీసీలకు అనేక పదవులు దక్కాయని, బీసీలకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చారని వారు గుర్తు చేశారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, బీసీలు బలహీనులు కాదు.. బలవంతులన్న విషయం నిరూపించుకోవాలసిన సమయం ఆసన్నమైందన్నారు.ఇక జగన్ ఇంటికెళ్లడం ఖాయం అని వారు అన్నారు.

**చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ..**






కోటలోని షాదీ మంజల్లో చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ను గూడూరు నియోజకవర్గం ఇంచార్జి పాశిం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. వైసీపీ ప్రభుత్వంలో కార్మికులకు జరిగిన నష్టాలను ప్రజలు, కార్మికులకు వివరించి వారిని చైతన్యపరిచేందుకు టెక్కలి నుండి కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రను గూడూరు నియోజకవర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సదాశివమ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతమ్మ, రాష్ట్ర కార్యదర్శి మునుస్వామి,గూడూరు డివిజన్ అధ్యక్షుడు కందలి బాలకృష్ణ యాదవ్, గూడూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పాదర్తి కోటేశ్వరరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 4 ఇంచార్జి డాక్టర్ ఆంబూరు సింధూజ, టీఎన్టీయూసీ గూడూరు నియోజకవర్గం అధ్యక్షుడు చెంగళరావు,వాకాడు మాజీ జడ్పీటీసీ బత్తిన ప్రమీల, వెంకన్నపాళెం సర్పంచ్ కోకోర్ల మధు యాదవ్,తల్లం శ్రీనివాసులు,నందం మోహన్,కోట శ్రీనివాసులు, దోసకాయల కృష్ణా మూర్తి, జనార్దన్,చంద్రయ్య, రామయ్య,గోవిందయ్య, యనమల శ్రీనివాసులు, శేషయ్య మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ.. బేల్దారి మృతి

**బాలాయపల్లి, జనవరి 22 (శ్రీచక్ర) :**



నాయుడుపేట వెంకటగిరి రోడ్డు మార్గం కాసరం కాసు రోడ్డు సమీపం వద్ద గుర్తు తెలియని వాహనం ఆదివారం ఢీ కొట్టడంతో బేల్దారి పనిచేస్తూ జీవ నం గడుపు తున్న పారిచర్ల ధన శేఖర్ (40)అక్క డక్కడ మృతి చెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు కథనం మేరకు తడ పట్టణం సునీత నగర్ చెంది న ధపశేఖర్ జీవనం సాగిస్తూండే వారు. వెంకటగిరిలో బేలుదారు పని ఉందని తల్లిదండ్రులకు చెప్పి ఆదివారం వెంకటగిరి కి వచ్చాడు. రాత్రి తిరిగి వెళు తుండగా నాయుడుపేట వెంకటగిరి రోడ్డు మార్గం కాసరం సమీపం క్రాస్ రోడ్డు వద్ద మృతి చెంది రోడ్డుపై పడి ఉండడంతో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిందని ఎస్ఐ వీరనారాయణ కు సమాచారం రావడంతో వెంకటగిరి ఆస్పత్రికి తరలించి. అతను ఫోన్ లో ఉన్న నెంబర్ సహాయంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి మృతదేహం అందజేశామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నపాండూరు సచివాలయం సిబ్బంది పనితీరుపై అసంతృప్తి




**వరదయ్యపాలెం, జనవరి 22 (శ్రీచక్ర) :**

వరదయ్యపాలెం మండలంలో చిన్నపాండూరు సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసింది.కానీ ఇందుకు భిన్నంగా చిన్నపాండూ రు సచివాలయంలో సామాన్య ప్రజలకు తమ సేవలకు అష్టకష్టాలు పడుతున్నారు.సచివాలయం సిబ్బంది వైఖరి పట్ల స్థానిక ప్రజలు కొందరు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బి ఎల్ ఓ పనితీరు కూడా విమర్శలు ఎదుర్కొనే పరిస్థితి ఎదురైంది.దీనిపై కొందరు నాయకులు స్థానిక తహసీల్దార్ గౌరీశంకర్ రావు దృష్టికి తీసుకెళ్లారు.సచివాలయంలో చేసుకోవలసిన పనులు,సిబ్బంది కొన్ని సేవలు చేయకపోవడంతో పక్క సచివాలయంకు వెళ్లి సేవలు చేసుకుంటున్న సందర్భాలు ఉన్నదని కొందరు తెలిపారు.

## శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో సీసీ రోడ్లు పరిశీలన



**కోట, జనవరి 22 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో నూతనంగా మూడు వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి అనుకూలంగా ఉన్నాయా లేదా అని రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,కాంట్రాక్టర్ దువ్వూరు. రఘురామిరెడ్డి లు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండడానికి ముందస్తు జాగ్రత్తలను తీసుకున్నారు.పరిసర ప్రాంతాల్లో కుటుంబాలకు ఆటంకాలు తలెత్తకుండా సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని కాంట్రాక్టర్ రఘురామి రెడ్డికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోట సర్పంచ్ ఇండ్ల.వెంకటరమణమ్మ, స్థానిక కాలనీవాసులు ఉన్నారు.



## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం : జేసీ శుభం భనల్స్

**తిరుపతి, జనవరి 22 (శ్రీచక్ర) :**

75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహిదామని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం భనల్స్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సమావేశం నందు డిఆర్ఓ పెంచల్ కిషోర్ తో కలసి ఈ నెల 26న నిర్వహించే 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన అధికారుల తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని పూర్తి పర్యవేక్షణ ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు, గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, స్టేజ్ డెకరేషన్ ను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ,సీటింగ్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డి ఎం అండ్ హెచ్ ఓ,పారిశు ధ్యం,త్రాగునీరు వసతి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్,గ్రామీణ నీటి సరఫరా ఎస్ ఈ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్ మరియు శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ను సమాచార శాఖ పర్యవేక్షించాలని,వివిధ శాఖల లో పనిచేసిన వారి నైపుణ్యాలను గుర్తించి జాబితాను వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు పంపిచాలన్నారు. ఎవ్వరికి కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు,ఆర్డీఓ నిశాంత్ రెడ్డి,వివిధ శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.




## ట్యాబులు పంపిణీ

**చిట్టమూరు ప్రతినిధి, జనవరి 22 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మొలకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 18 మంది విద్యార్థులకు రవీంద్రారెడ్డి, స్థానిక సచివాలయ కన్వీనర్ సుంకర కృష్ణ యాదవ్ ల చేతుల మీదుగా ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. సమాజంలో అంతరాలు తొలగించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా నాడు- నేడు, పలు కార్యక్రమాలు చేపట్టి విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు ఆడుతున్న పడుతూ చదువు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రాజు, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## మల్లాంలో కన్నుల నిండుగా..రాములోరి కళ్యాణ వేడుక

- శాస్త్రోక్తంగా కళ్యాణం, అన్నదాన కార్యక్రమం
- కామాక్షి సమేత మార్కండేయ స్వామి,శ్రీరామ సాయి ఆలయాలలో ప్రత్యేక పూజలు

**చిట్టమూరు, జనవరి 22 (శ్రీచక్ర) :**




అయోధ్యలో భవ్యరామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,మల్లాంలో సోమవారం కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ వేడుకను నిర్వహించారు. ఉభయకర్తలు శ్రీమతి నాగేశ్వరమ్మ,పాపారెడ్డి వెంకట సుబ్బారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ కామాక్షి సమేత మార్కండేయ స్వామి,శ్రీ రామసాయి ఆలయాల సముదాయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై ఉత్సవ మూర్తులను పుష్పాలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు,స్థానిక ఆలయాల ప్రధాన అర్చకులు సుధీర్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహెూత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టా సమయంలో జై శ్రీరామ్,జయ జయ రామ, శ్రీరామ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అంతకుముందు ఆయా ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఉభయకర్త వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ,ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయాల ట్రస్టీలు దువ్వూరు శేషరెడ్డి, దువ్వూరు రమణా రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# రాజమౌళితో తదుపరి చిత్రంకోసం మహేశ్ రెడీ

ఇటీవలే గుంటూరు కారం సినిమా విజయంతో జోరుమీదున్న సూపర్ స్టార్ మహేశ్‌బాబు ఎస్ఎస్ఎంబీ 29 తో బిజీ అవబోతున్నాడని ఇప్పటికే వార్తలు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. తాజాగా ప్రిన్స్ అభిమానులకు మంచి కిక్కిచ్చే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఎస్ఎస్ఎంబీ 29కు సంబంధించి డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ఉగాది నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందట. అంతేకాదు ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్ఎస్ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని, ఇందులో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని రైటర్ విజయేంద్రప్రసాద్ హింట్ కూడా ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని 2026 ఉగాది కానుకగా విడుదల చేయనున్నట్టు సమాచారం. యాక్షన్ డ్రామా నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ మూవీలో హిందీ యాక్టర్లతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోవాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదే నిజమైతే జక్కన్న నుంచి మరో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ రావడం పక్కా అయిపోయినట్టేనంటున్నారు సినీ జనాలు. ఎస్ఎస్ఎంబీ 29 కోసం రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌లో షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్నారని.. ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఈ సెట్‌లోనే అగ్రభాగం షూటింగ్ జరుగనుండగా.. మిగిలిన భాగాన్ని ఆఫ్రికా, యూరప్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.





## నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ ఉంది: తాప్సీ

'డంకీ' సక్సెస్‌ను ఆస్వాదిస్తున్న తాప్సీ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' చిత్రంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఇండస్ట్రీ ఏదైనా నటీనటులకు ఒక పవర్ ఉంటుంది. దాంతోపాటే కొన్ని బాధ్యతలు కూడా ఉంటాయి. ఇతర నటీనటులను వేలెత్తి చూపించి.. వాళ్లు ఇలాంటివి చేయకుండా ఉండాల్సిందని చెప్పే మనస్తత్వం నాకు లేదు. ఎందుకంటే, అది వాళ్ల వ్యక్తిగత అభిప్రాయం. మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. నచ్చింది ఎంచుకునే స్వేచ్ఛ సమాజం మనకు ఇచ్చింది. నేను అయితే అలాంటి కథలకు ఓకే చెప్పను' అని తాప్సీ అన్నారు. దేశ సరిహద్దుల ద్వారా అక్రమంగా ప్రయాణించడాన్ని డాంకీ ట్రావెల్ అంటారు. పంజాబీ వాళ్లు దానిని 'డంకీ' అని పిలుస్తుంటారు, అలా.. భారత్ నుంచి ఎన్నో దేశాలు దాటి యూకేలోకి అక్రమంగా ప్రవేశించే స్నేహితుల చుట్టూ తిరిగే కథతో రూపొందిన చిత్రమిది. రాజ్‌కుమార్ హిరాణీ దర్శకత్వం వహించారు. షారుక్ ఖాన్, విక్కీ కౌశల్, తాప్సీ కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 21న విడుదలై విజయం సాధించింది.



# అయోధ్యలో తారల సందడి







అయోధ్యలో రాముడి ప్రతిష్ట జరగబోతు న్న శుభ సందర్భాన్ని పురస్కరించు కొని యావత్ ప్రపంచం రామనామ స్మరణతో భక్తితో పులకరించిపోయింది. ఆహ్వానాన్ని పురస్కరించుకొని బాలీవుడ్, టాలీవుడ్, తమిళనాడు, మలయాళం నుండు అనేకమం ది నటీనటులు అయోధ్య నగరాన్ని చేరుకున్నా రు.హైదరాబాద్ నుండి మెగా స్టార్ చిరంజీ వి, భార్య సురేఖతో పాటుగా తనయుడు రామ్ చరణ్ కూడా అయోధ్యకు చేరుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీ కూడా కనిపించారు. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కూడా అయోధ్యకి చేరుకున్నారు. అక్కడ అతను తన ప్రియ మిత్రుడు అనుపమ్ ఖేర్‌ని కలవటంతో చాలా సంతోషంగా కనిపించారు. ఇక బాలీవుడ్ నుండి రణబీర్ కపూర్, అతని భార్య అలియా భట్ కూడా ప్రత్యేక ఆహ్వానాన్ని పురస్కరించుకొని అయోధ్య నగరం చేరుకున్నారు. వారితో పాటు దర్శకుడు రోహిత్ శెట్టి కూడా వున్నారు. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తనయుడు అభిషేక్ బచ్చన్ మిగతా కుటుంబ సభ్యులతో అయోధ్య నగరం చేరుకున్నారు. రామ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించడానికి బచ్చన్ కుటుంబం అంతా అయోధ్య చేరుకున్నారు. నటి మాధురి దీక్షిత్ తన భర్తతో అయోధ్య నగరం చేరుకొని ఈ ఉత్సవం వీక్షించడానికి వచ్చారు. కత్రినా కైఫ్, భర్త విక్కీ కౌశల్ తో భారతీయ సంప్రదాయమైన చీరలో కనిపించి, అయోధ్య నగరం చేరుకున్నారు. ప్రముఖ నటి కంగనా రనౌత్ ఒకరోజు ముందుగానే అయోధ్య నగరానికి చేరుకున్నారు. అక్కడ మందిరాలని శుభ్రం చేస్తూ, హోమం కూడా చేశారు.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**